అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :176 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 29 - డిసెంబర్ - 2025

## ఈ ఏడాది ప్రత్యేకంగా ముక్కోటి ఏకాదశి



ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వస్తారు.

ఈ ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకుని ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఏలూరు జిల్లా, డిసెంబరు 28 ): ద్వారకా తిరుమలకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. మిగతా..2లో

## నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...



2

మన్ కీ బాత్‌లో నరసాపురం లేస్ కళను ప్రస్తావించిన ప్రధాని మోదీ

ప్రధాని ప్రశంసలపై సోషల్ మీడియాలో ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

ఈ కళను కాపాడుతున్న మహిళల నైపుణ్యాన్ని అభినందించిన సీఎం

నరసాపురం లేస్‌కు జీఐ ట్యాగ్ లభించిందని గుర్తుచేసిన ప్రధాని

ఈ కళ ద్వారా లక్ష మంది మహిళలు ఉపాధి పొందుతున్నారని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరసాపురం లేస్ క్రాఫ్ట్ (కుట్లు అల్లికల కళ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఆదివారం ప్రసారమైన తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ కళ యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధాని ప్రశంసలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు.

## తెలంగాణకు మోడీ ఏమీ చేయలేదంటారా..



హైదరాబాద్: తెలంగాణకు గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఏమీ చేయలేదని వ్యాఖ్యానించిన వారి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఇటీవల గెలిచిన సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను బీజేపీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆదివారం పోస్ట్ చేసింది. ఆ వీడియోలో హరీశ్‌రావు మాట్లాడుతూ, 'నేను మా సర్పంచ్‌లను కోరేది ఒక్కటే.. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 85 శాతం ఢిల్లీ నుంచి నేరుగా మీ ఖాతాల్లో జమ అవుతాయి. ఈ డబ్బులను సీఎం రేవంత్ రెడ్డి గానీ, మంత్రులు గానీ ఆపలేరు. ఢిల్లీ నుంచి గల్లీకి డైరెక్ట్‌గా సర్పంచ్‌ల ఖాతాల్లోకి డబ్బులు వస్తాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆధారంగా చేసుకుని తెలంగాణ బీజేపీ ట్వీట్ చేస్తూ.. మిగతా..2లో

# మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం

- తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపణ
- 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ
- ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్

తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని అత్తిబెలెలో ఇన్ఫోసిస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు. రాయితీపై పొందిన భూమిని నిర్దిష్ట ప్రయోజనానికి వాడనప్పుడు,

## అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్...



2లో..

- రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్
- హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత
- పాలమూరు–రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు
- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం

## ఆపరేషన్ సిందూర్ తో తీవ్రంగా భయపడిన పాక్...



2

- 'ఆపరేషన్ సిందూర్' వేళ బంకర్‌లోకి వెళ్లమన్నారని అంగీకరించిన పాక్ అధ్యక్షుడు జర్దారీ
- పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన సైనిక చర్య
- ఆపరేషన్ సమయంలో పాక్ అగ్రనాయకత్వంలో తీవ్ర భయాందోళన

## దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు

# 'యువశక్తే మన బలం'

## మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

- 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణం
- మహా కుంభమేళాను చూసి ఆశ్చర్యపోయిన ప్రపంచం
- మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ



ఢిల్లీ : ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి మిగతా..2లో

## ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్



- ★ దీక్షా విరమణ మండపం, భారీ సత్రాల నిర్మాణాలకు భూమిపూజ చేయనున్న పవన్
- ★ టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో అభివృద్ధి పనులు

హైదరాబాద్: తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో సందర్శించనున్నారు. 2026 జనవరి 3వ తేదీ శనివారం ఆయన కొండగట్టును సందర్శించనుండటంతో ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పర్యటన సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాల్లో పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న భారీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మిగతా..2లో

## 54 మంది మృతి కేసులో కీలక పరిణామం



2

- సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసులో సిగాచి ఎండీ అరెస్ట్
- అమిత్ రాజ్ సిన్హాకు జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు
- దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్

హైదరాబాద్: తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో 54 మంది కార్మికుల ప్రాణాలు బలిగొన్న భారీ అగ్నిప్రమాదం జరిగిన ఆరు నెలల తర్వాత, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఏపీకి ఏడాదిలోనే రూ.9500 కోట్ల రైల్వే ప్రాజెక్టులు



2

- ఏపీలో 8 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయన్న కేంద్ర సహాయ మంత్రి సోమన్న
- హిందూపురంలో వందేభారత్‌కు స్టాపింగ్‌ను ప్రారంభించిన మంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా 1,560 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాల నిర్మాణం కొనసాగుతోందని వెల్లడి

## గాదె ఇన్నయ్య మా ఇల్లును సందర్శించిన మంత్రి సీతక్క




హైదరాబాద్ : ఇటీవల మావోయిస్టు భావజాలాన్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలతో జాతీయ దర్యాప్తు సంస్థ మాజీ నక్సలైట్, తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇన్నయ్య నడుపుతున్న స్టేషన్ ఘనపూర్ లోని 'మా ఇల్లు' అనాథాశ్రమాన్ని నేడు పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సందర్శించారు. అక్కడి పిల్లలతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారంతా మా డాడీని తీసుకురండి మేడం అంటూ భోరున ఏడ్చారు. దీంతో కొద్దిసేపు సీతక్క కిడా భావోద్వేగానికి గురయ్యారు. త్వరలోనే తప్పకుండా వస్తారని వారికి ధైర్యం చెప్పారు. వారందరి చదువుకు, వసతికి తాను అన్ని ఏర్పాట్లు చేస్తానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం సాగరం అనే గ్రామంలో మంచానికే పరిమితమైన ఇన్నయ్య తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు.

## డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ

- పశ్చిమగోదావరి జిల్లా పెదమైనవానిలంకలో పర్యటించిన నిర్మలా సీతారామన్
- పీఎం లంకను నేను దత్తత తీసుకోవడం కాదు, ప్రజలే నన్ను దత్తత తీసుకున్నారని వెల్లడి

2లో..




అమరావతి : విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మన దేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చే విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలని

మొదటి పేజీ తరువాయి

## అయోధ్య బాలరాముడ్ని దర్శించుకున్న సీఎం చంద్రబాబు....

చంద్రబాబు పేర్కొన్నారు. ఈ పర్యటనపై చంద్రబాబు స్పందిస్తూ, "ఈరోజు అయోధ్యలోని దివ్యమైన, అద్భుతమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకునే భాగ్యం కలిగింది. మరోసారి ఇక్కడికి రావడం ఎంతో శాంతియుతంగా, ఆధ్యాత్మికంగా అనిపించింది. శ్రీరాముడి విలువలు, ఆదర్శాలు మనందరికీ శాశ్వతమైన పాఠాలు. అవి మనకు ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ, స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. అంతకుముందు, బాలరాముడి దర్శనార్థం అయోధ్య చేరుకున్న చంద్రబాబుకు దేవాలయ అధికారులు, ఉత్తరప్రదేశ్ ఎన్డీఏ నాయకులు ఘన స్వాగతం పలికారు.

## మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం

దానిని వాణిజ్య ధరకు అమ్ముకునే హక్కు ఇన్ఫోసిస్‌కు లేదని, దాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కార్తీ చిదంబరం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "తెలంగాణలోనూ అదే డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగాల కల్పన వంటి ప్రత్యేక ప్రయోజనాల కోసం రాయితీలపై ఇచ్చిన భూములను అమ్మి, బంధువులకు లబ్ధి చేకూర్చే హక్కు ప్రభుత్వానికి లేదు. ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించి ప్రజల అవసరాలకు వాడాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, పేదలకు ఇళ్లు, పార్కులు, బస్ స్టాండ్లు, పార్కింగ్ కోసం ఆ స్థలాలు అవసరం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో గజం లక్ష రూపాయలు పలికే భూమిని కేవలం రూ.4,000కే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ 'సేల్ ఆఫర్' చూసి మోసపోవద్దని రియల్ ఎస్టేట్ డెవలపర్లను హెచ్చరించిన కేటీఆర్, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## ఆలయం వద్ద భారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న పవన్ కల్యాణ్

ప్రధానంగా హనుమాన్ దీక్షలు చేపట్టే వేలాది మంది భక్తులకు ఉపయోగపడే విధంగా దీక్షా విరమణ మండపం, ఆధునిక వసతులతో కూడిన సత్రం నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమిపూజ చేయనున్నారు. ఈ అభివృద్ధి పనులను టీటీడీ బోర్డు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. సుమారు రూ.35.19 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షా విరమణ చేసేలా విశాలమైన మండపాన్ని నిర్మించనున్నారు. అలాగే, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 96 గదులతో కూడిన భారీ సత్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణాలు కొండగట్టు ఆలయ చరిత్రలో భక్తుల సౌకర్యాల పరంగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి. పవన్ కల్యాణ్ తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయాల ముందు కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సమయంలో పవన్ కల్యాణ్ కు భక్తులు సమస్యలు విన్నవించారు. ఆ నేపథ్యంలో టీటీడీ నిధుల ద్వారా ఇక్కడ సౌకర్యాల ఏర్పాటునకు హామీ ఇచ్చారు. టీటీడీ ద్వారా పవన్ నిధులు మంజూరు చేయించారు. ఇప్పుడు ఏపీ ఉపముఖ్యమంత్రి హోదాలో, టీటీడీ భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమానికి ఆయన హాజరవడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. పవన్ కల్యాణ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, జనసేన కార్యకర్తలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

## 54 మంది మృతి కేసులో కీలక పరిణామం

అనంతరం ఆయన్ను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఈ అరెస్ట్ విషయాన్ని సిగాచి కంపెనీ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు అధికారికంగా తెలియజేసింది. అగ్నిప్రమాద ఘటనపై జరుగుతున్న విచారణలో భాగంగా శనివారం అమిత్ రాజ్ సిన్హాను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొంది. కంపెనీ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని, డిప్యూటీ గ్రూప్ సీఈఓ లిజా స్టీఫెన్ చాకో తాత్కాలికంగా బాధ్యతలు చూస్తారని వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 30న పశమైలారంలోని సిగాచి పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి, పెద్ద ఎత్తున మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. ఈ ప్లాంట్‌లో టాబ్లెట్లు, క్యాప్సూల్స్‌లో ఉపయోగించే మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ పౌడర్‌ను తయారు చేస్తారు. ఈ ఘటనపై బీడీఎల్-భానూర్ పోలీసులు కంపెనీ యాజమాన్యంపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఇన్ని రోజులుగా అరెస్టులు జరగకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ కేసులో దర్యాప్తు జాప్యంపై గత నెలలో తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా, విచారణాధికారిని కోర్టుకు పిలిపించి కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు జోక్యం చేసుకున్న కొద్ది రోజులకే ఈ అరెస్ట్ జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం చెల్లించడానికి సిగాచి యాజమాన్యం అంగీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో హైకోర్టుకు తెలిపింది.

## ఆపరేషన్ సిందూర్ తో తీవ్రంగా భయపడిన పాక్...

ఢిల్లీ : భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్ ఉన్నత నాయకత్వాన్ని ఎంతగా భయపెట్టిందో స్వయంగా ఆ దేశ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మాటల్లోనే వెల్లడైంది. ఆపరేషన్ సమయంలో తనను బంకర్‌లోకి వెళ్లి దాక్కోవాలని సైన్యం సూచించిందని ఆయన అంగీకరించారు. ఈ వ్యాఖ్యలతో భారత దాడుల తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. ఇటీవల ఓ బహిరంగ సభలో జర్దారీ మాట్లాడుతూ, "నా మిలటరీ సెక్రటరీ నా వద్దకు వచ్చి, 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ దాడులు చేస్తోంది, యుద్ధం ప్రారంభమైంది, మనం బంకర్‌లోకి వెళదాం' అని సూచించాడు" అని తెలిపారు. అయితే, తాను ఆ సూచనను తిరస్కరించానని, "నాయకులు యుద్ధభూమిలోనే ప్రాణాలు విడుస్తారు కానీ, బంకర్లలో కూర్చుని చనిపోరు" అని ధీమాగా చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణులతో విరుచుకుపడింది. కనీవినీ ఎరుగని రీతిలో భీకరదాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. భారత్ దాడుల తీవ్రతకు పాక్ అధ్యక్ష భవనం సైతం వణికిపోయిందనడానికి జర్దారీ వ్యాఖ్యలే నిదర్శనం. ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న కఠిన వైఖరి పాకిస్థాన్‌ను ఏ స్థాయిలో కలవరానికి గురిచేసిందో ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

## అసెంబ్లీ సమావేశాల కోసం హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్...

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. రేపటి (డిసెంబరు 29) నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏ ఎజెండాతో ముందుకు వస్తుందో గమనించి, దానికి అనుగుణంగా దీటుగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీ లోపల, బయట బలమైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, అసెంబ్లీ సమావేశాల కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతేస్థాయిలో బదులిచ్చారు. ఈ మాటల యుద్ధం తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఇవి అత్యంత ఆసక్తికరంగా మారాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చలు, ఆరోపణలతో సభ దద్దరిల్లనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణకు మోడీ ఏమీ చేయలేదంటారా..

'పన్నెండు ఏండ్ల నుంచి ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు చేసింది ఏమి లేదు అని అన్న వారి పన్లు రాలగొట్టండి, అధికారం పోయినంక, అంధకారం నుంచి బయటికి వచ్చి తన్నీరు హరీశ్‌రావు అనిన ఈ మాట ఇన్నేండ్ల నుంచి తప్పు అన్న వాడిని, ఇక ముందు అనేవాడిని పట్టుకుని తన్నుర్రి, గ్రామీణాభివృద్ధికి గరిష్ట శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే కల్పించింది అని పదే పదే బీజేపీ నాయకులు చెప్పినా.. బీజేపీపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్- బీఆర్ఎస్ నాయకులకు ఆ ప్రజలే బుద్ధి చెప్తారు.' అని ట్వీట్‌లో పేర్కొంది

## నరసాపురం లేస్ క్రాఫ్ట్ పై ప్రధాని మోదీ ప్రశంసలు...

"నరసాపురం లేస్ కళను ప్రశంసించినందుకు ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు. తరతరాలుగా కుటుంబాలు, సంఘాలు కాపాడుకుంటున్న అనేక సంప్రదాయ కళలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. నరసాపురంలో పుట్టిన క్రోచెట్ లేస్ తయారీ అటువంటి అద్భుతమైన కళారూపం" అని పేర్కొన్నారు. ఈ కళను కాపాడటమే కాకుండా, ప్రపంచానికి పరిచయం చేస్తున్న మహిళల నైపుణ్యాన్ని, అంకితభావాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కళకు, కళాకారులకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. అంతకుముందు తన ప్రసంగంలో ప్రధాని మోదీ, సంప్రదాయ కళలు సమాజానికి సాధికారత కల్పించడంతో పాటు ఆర్థిక ప్రగతికి ముఖ్యమైన సాధనంగా నిలుస్తాయని అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ కళ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. తరతరాలుగా ఈ కళ మహిళల చేతుల్లోనే భద్రంగా ఉంది" అని కొనియాడారు. ఈ కళను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నాబార్డ్ కలిసి పనిచేస్తున్నాయని, కళాకారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాయని ప్రధాని వివరించారు.

# డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ

మొదటి పేజీ తరువాయి

సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో నిర్మలా సీతారామన్ పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర మౌలిక సదుపాయాలను ఆమె ప్రారంభించారు. పెదమైనవానిలంకలో కేంద్రమంత్రి పర్యటన: దత్తత గ్రామమైన పెదమైనవానిలంకలో నిర్మించిన సైక్లోన్ భవనం అనేక విధాలుగా ఉపయోగపడటం సంతోషాన్నిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. పెదమైనవానిలంకలో పర్యటించిన ఆమె, తాను గ్రామాన్ని దత్తత తీసుకోవడం కాదు, గ్రామమే తనను దత్తత తీసుకుందని ఉద్వేగానికి లోనయ్యారు.

### డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు: గ్రామ మహిళల మద్దతులో సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన అనేక మంది దేశ, విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. శిక్షణపై సర్వేలో పెదవానిలంక దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని



సంతోషం వ్యక్తం చేశారు. డ్రోన్ల వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం (పెదమైనవానిలంక)లో శిక్షణ ఇస్తున్నారని నిర్మల అన్నారు. తద్వారా స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. " పీఎం లంకను నేను దత్తత తీసుకోవడం కాదు ప్రజలే నన్ను దత్తత తీసుకున్నారు. గ్రామాల దత్తత ప్రధాని మోదీ ఆలోచన. పీఎంలంకలోని సైక్లోన్ భవనం అన్ని విధాలుగా ఉపయుక్తం. పెదమైనవానిలంకలో నిర్మించిన సైక్లోన్ భవనం అనేక విధాలుగా ఉపయోగపడటం సంతోషాన్నిస్తోంది. మహిళల మద్దతుతో సైక్లోన్ భవనం డిజిటల్ భవనంగా మారింది. ఈ భవనంలోనే విశ్వకర్మ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి ఉపాధి. శిక్షణ పొందిన యువత దేశ, విదేశాల్లో మంచి స్థానంలో ఉన్నారు. శిక్షణపై సర్వేలో రెండో స్థానంలో పీఎం లంక నిలిచింది. జాలర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి. ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని ఆలోచనలు చేయాలి. డ్రోన్ వినియోగంపై ఏపీలో తొలిసారి పీఎం లంకలో శిక్షణ. జిల్లాలో 146 మంది జాలర్లకు ఏడాదిలో పీఎంఏవై కింద ఇళ్లు ఇవ్వాలి." - నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి ఏడాదిలోగా గృహాలిచ్చేలా చర్యలు: ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న గ్రామస్థులకు వచ్చే ఏడాదిలోగా గృహాలు పూర్తిచేసి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఈ సందర్భంగా మంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. అలాగే మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అంతకుముందు పెదవానిలంకలో నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమంలో నిర్మల పాల్గొన్నారు. యువతకు దిశానిర్దేశం: అనంతరం గ్రామంలోని డిజిటల్ భవన్‌ను సందర్శించారు. డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ నైపుణ్య కేంద్రాలను ప్రారంభించారు. శిక్షణ కేంద్రాలకు సంబంధించిన వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని కోరారు. తీర ప్రాంతానికి ఏం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామనీ, విద్యార్థులు బాగా చదవాలని సూచించారు.

# దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు- యువశక్తే మన బలం'

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్లు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

ఆపరేషన్ సిందూర్, దేశభక్తికి ప్రతీక

దేశ భద్రత గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి దీటుగా మే 7న పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో కచ్చితమైన దాడులు చేసింది. మే 10న పాకిస్థాన్‌తో సైనిక ఘర్షణ ముగిసింది. ఆ సమయంలో దేశంలోని నలుమూలల నుంచి 'మా భారతి' పట్ల ప్రేమ, భక్తి వెల్లువెత్తింది. ప్రజలు తమదైన రీతిలో సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన భద్రత విషయంలో రాజీపడదని ప్రపంచానికి చాటిచెప్పాం" అని మోదీ వివరించారు.

ప్రపంచాన్ని అబ్బురపరిచిన కుంభమేళా

దేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రధాని ప్రస్తావించారు. "ఈ ఏడాది ప్రారంభంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా ఒక అద్భుతం. అక్కడికి తరలివచ్చిన కోట్లాదిమంది భక్తులను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. మన విశ్వాసం, సంస్కృతి, వారసత్వానికి ఇది నిదర్శనం. అలాగే సంవత్సరం చివరలో అయోధ్య రామాలయంలో జరిగిన 'ధ్వజారోహణ' కార్యక్రమం ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపింది. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు చూపించిన ఉత్సాహం అద్భుతం" అని ఆయన కొనియాడారు.

క్రీడల్లో స్వర్ణయుగం, అమ్మాయిల జోరు

2025లో క్రీడల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేశారు. "మన పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. మన అమ్మాయిలు మహిళల బ్లైండ్ టీ20 వరల్డ్ కప్‌లోనూ విజయం సాధించారు. ఆసియా కప్ టి20లో మన జెండా రెపరెపలాడింది. పారా అథ్లెట్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండించారు" అని చెప్పారు.

అంతరిక్షంలోనూ మన ముద్ర

విజ్ఞాన శాస్త్రం, టెక్నాలజీలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని అన్నారు. "అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను మన యువత అందిపుచ్చుకుంటోంది" అని ప్రధాని మెచ్చుకున్నారు.

స్వదేశీ నినాదం, యువశక్తి

దేశ ప్రజలు 'స్వదేశీ' ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని మోదీ చెప్పారు. "భారతీయుల చెమట, మన మట్టి వాసన ఉన్న వస్తువులనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. యువశక్తే భారత ప్రధాన బలం స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు చాలా బాగున్నాయి. ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోందంటే దానికి కారణం మన యువతే" అని మోదీ స్పష్టం చేశారు.

### పర్యావరణం - భవిష్యత్తు

పర్యావరణ పరిరక్షణలోనూ మనం ముందున్నామని ప్రధాని తెలిపారు. "దేశంలో చీతాల సంఖ్య 2025 నాటికి 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం. ఈ ఏడాది కొన్ని చోట్ల ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా మనం ధైర్యంగా నిలబడ్డాం. 2025 మనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇప్పుడు నూతన సంకల్పం, కొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

### ఈ ఏడాది ప్రత్యేకంగా ముక్కోటి ఏకాదశి

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది స్వామివారి గిరిప్రదక్షణ, నిజరూప దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

### గిరి ప్రదక్షణ..

స్వామివారి గిరి ప్రదక్షణ ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 2



గంటలకు ప్రారంభం కానుంది. ఆలయ మొదటి మెట్టు వద్ద నుంచి ఈ ప్రదక్షణ మొదలుకానుంది. గిరి ప్రదక్షణ ఆలయం నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుంది. గిరి ప్రదక్షణ నేపథ్యంలో భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ పాదయాత్ర చేస్తారు.

నిజరూప దర్శనం

ఆలయంలో స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉండనుంది. ఈ క్రమంలో భక్తులు స్వామి వారి పూజా అర్చనలో పాల్గొని నిజరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### ముక్కోటి ఏకాదశి..

ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాన్ని చేసుకుంటారు.

ప్రత్యేక క్యూ లైన్లు..

ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. వీటిలో రూ. 100, 200, 500ల టికెట్లపై ప్రత్యేక దర్శనపు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తులు ఈ టికెట్లను కొనుగోలు చేసి, త్వరగా దర్శనం తీసుకోవడానికి వీలైన మార్గాలను ఉపయోగించుకోవచ్చని సూచించారు.

### భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో పార్కింగ్, భక్తుల అవసరాలకు అనుగుణంగా ఇతర సేవలు అందిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# ఏపీకి ఏడాదిలోనే రూ.9500 కోట్ల రైల్వే ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి

అమరావతి : కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో రూ.9,470 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు అనుమతినిచ్చినట్లు కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎనిమిది వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని, దేశంలోనే తొలిసారిగా హిందూపురంలో తాలూకా స్థాయిలో వందేభారత్‌కు స్టాపింగ్ కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది హిందూపురం ప్రజలకు ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన ప్రత్యేక బహుమతి అని ఆయన అన్నారు. శనివారం ఆయన శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం, సోమందేపల్లిలో పర్యటించారు. సోమందేపల్లి మండలం చాకర్లపల్లి వద్ద రూ.4 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.



సవితతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం హిందూపురం చేరుకున్న మంత్రి, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి యశ్వంత్‌పూర్ - హైదరాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు హిందూపురంలో స్టాపింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సోమన్న మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 1,560 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాల నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. అలాగే 717 ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వీటిలో తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నం, హిందూపురం, ప్రశాంతి నిలయం స్టేషన్లు కూడా ఉన్నాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వేగంగా ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి భారీగా రైల్వే నిధులు కేటాయించడంతో మౌలిక సదుపాయాల విస్తరణకు ఊపొస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రైల్వేశాఖ నుంచి మరిన్ని నిధులు కేటాయించామని మంత్రి సోమన్న తెలిపారు.

# కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు- భారతదేశ ఆత్మకు గొంతుక: రాహుల్ గాంధీ

140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న కాంగ్రెస్- ఈ క్రమంలో పార్టీని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ పోస్టు- కాంగ్రెస్ కేవలం రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని వెల్లడి

ఢిల్లీ : కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. దిల్లీలోని ఇందిరాభవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. "ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళు లర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్?లో ఓ పోస్ట్ పెట్టారు.

### దిగ్విజయ్ వ్యాఖ్యలకు శశిథరూర్ మద్దతు

మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్?లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. దిల్లీలోని ఇందిరా భవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా శశిథరూర్ సమాధానమిచ్చారు.

### కాంగ్రెస్ బలోపేతం కావాలి : శశిథరూర్

"మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. "బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్?సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్?లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్?లో శశిథరూర్ పోస్ట్ చేశారు.

### అసలేంటి వివాదం?

శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆరెస్ఎస్?లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్?కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని కొనియాడారు. దీంతో వివాదం చెలరేగింది. హస్తం పార్టీ నేతలు ఆయనపై మండిపడ్డారు. అయితే ఈ విషయంపై దిగ్విజయ్ ఆదివారం యూటర్న్ తీసుకున్నారు. శనివారం నాటి తన వ్యాఖ్యలపై స్పందించమని విలేకరులు అడిగినప్పుడు, ప్రతి సంస్థకు బలోపేతం అవసరమని అన్నారు. "50 సంవత్సరాలుగా నేను కాంగ్రెస్ పార్టీతో ఉన్నాను. నేను అసెంబ్లీలో, పార్లమెంటు, పార్టీలో ఈ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాను. నాకు ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతంతో ప్రాథమిక విభేదాలు ఉన్నాయి. నేను ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకం. ఆర్ఎస్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాను.



పోరాడుతూనే ఉంటాను" అని దిగ్విజయ్ సింగ్ తెలిపారు.

### 'ఆ పోస్టును బీజేపీ వక్రీకరిస్తోంది'

ఇదిలా ఉండగా, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్ పోస్ట్ ఉద్దేశాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని తాను భావిస్తున్నానని అన్నారు. ద్వేషాన్ని వ్యాప్తి చేసే, మహాత్మా గాంధీని చంపిన గాడ్సే నుంచి ప్రేరణ పొందే సంఘ్ నుంచి తాము ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బ్రిటిష్ పాలకుల అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటం చేసిందని గుర్తు చేశారు.

## ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే చుక్కలు చూడాల్సిందే



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని,మిడ్ మానేర్ రాజర్వాయర్ నుండి ఒగులాపూర్ మీదుగా వెళ్లే కెనాల్ పనులు పూర్తిగా కాకపోవడం తో రోడ్డు పూర్తి గుంతల మయమై బస్ లో ప్రయాణం చేయడానికి మహిళలు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు,ఇల్లంతకుంట లో డిగ్రీ కళాశాల లేకపోవడం తో 35 గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు సిరిసిల్ల, సిద్ధిపేట, కరీంనగర్ జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు,డిగ్రీ ఉన్నత చదువులు చదవడానికి పట్టణాలకు వెళ్లలేక స్వస్తి పలుకుతూ బంగారు భవిష్యత్తు ను కోల్పోతున్నారు, వెంటనే గౌరవ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జరుగనున్న శీతాకాల అసెంబ్లీ సమావేశంలో మండల ప్రజా సమస్యలపై చర్చించి త్వరగా కెనాల్ పనులు పూర్తి చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనీ తెలిపారు, మండల ప్రజా సమస్యల పరిష్కారానికై అఖిల పక్షం పార్టీ ల నాయకులను, యువజన విద్యార్థి సంఘాల నాయకులను, ప్రజలను ఏకం చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్, బిజెపి రాష్ట్ర నాయకుడు మ్యాకల మల్లేశం, బిఎస్పి జిల్లా నాయకుడు ఏనుగుల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఐజి ఫ్లాట్ల పై సందేహాల నివృత్తి

అవగాహన నిమిత్తం

సోమవారం నాడు శ్రీరాంనగర్ కు హౌసింగ్ బోర్డు అధికారులు.



**అక్షర విజేత ఖమ్మం:** హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని ఎల్ ఐ జి ఫ్లాట్ల(ఫ్లాట్స్) విక్రయాలు కేటాయింపు ప్రక్రియపై అవగాహన కల్పించడానికి శ్రీరాం నగర్ లోని హౌసింగ్ బోర్డు ప్రాజెక్టు సైట్ వద్ద సోమవారం నాడు అధికారులు అందుబాటులో ఉండనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఖమ్మంకు వస్తున్నారని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ వి. రమణారెడ్డి , బోర్డు కార్యదర్శి ఎస్. విమలా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అధికారుల బృందం సోమవారం ఉదయం (డిసెంబరు 29 వ తేదీ) 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గం. లవరకు అందుబాటులో ఉంటారు. ఖమ్మం శ్రీరాం నగర్ లో హౌసింగ్ బోర్డు, ప్రేవేటు భాగస్వామ్యంతో నిర్మించిన అపార్ట్ మెంట్ లలో ని ఫ్లాట్లను అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజలకు విక్రయించాలని నిర్ణయించి నోటిఫికేషన్ విడుదల చేశారు. మార్కెట్ కంటే తక్కువ ధరల్లో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి వస్తున్న ఈ ఫ్లాట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, కేటాయింపు పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి, స్థానికుల సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారుల బృందం ఖమ్మంలో అందుబాటులో ఉండనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఫ్లాట్ల కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని బోర్డు కార్యదర్శి విజ్ఞప్తి చేశరు.

## లంబాడా సమాజానిక నూతన దిశ చూపనున్న కమిటీ

లంబాడా కమిటీ అధ్యక్షులుగా సునీల్, రాజు

ప్రధాన కార్యదర్శి యోగి, కార్యదర్శి రమేష్ లు ఎన్నిక



**అక్షర విజేత,వెంకటాపూర్( రామప్ప):-** వెంకటాపూర్ మండల కేంద్రంలోని బోజ్జనాయక్ తండాలో ఆదివారం రోజున లంబాడా కుల సంఘం కమిటీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు బానోత్ పర్తి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్షులుగా బానోత్ సునీల్, జరుప్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బానోత్ యోగి, కార్యదర్శిగా అజ్మీర రమేష్, కమిటీ సలహాదారులుగా బానోత్ రవి, జరుప్ల రమేష్ లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. లంబాడా కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్యా-ఉద్యోగ అవకాశాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తండా అభివృద్ధితో పాటు యువత సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కమిటీ ఎన్నిక విజయవంతంగా జరగడంపై కుల పెద్దలు, మహిళలు, సంఘ సభ్యులు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్ నాయక్, కపిల్, రాజేందర్, లలెందర్, రవి, గోపాల కృష్ణ, జవహర్ నాయక్, రాహుల్, రఘు, జీవన్, కరణ్ సింగ్, భజ్జా నాయక్, నరాణ్ సింగ్, నాగరాజు, కళ్యాణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య మరియు పశు సంరక్షణ శాఖ తెలంగాణ ప్రభుత్వం





**అక్షర విజేత:ఏదుల :** గొర్రెలు,మేకలకు సామూహిక ఉచిత నట్టల నివారణ కార్యక్రమం లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తు, మనుషులతో పాటు మూగజీవుల ప్రాణ రక్షణతో పాటు వాటి ఆరోగ్యం కూడా ముఖ్యమేనని రైతులకి గుర్తు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ శ్రీ పగుడాల రవి గారు మాట్లాడుతూ "జీవాలా ఆరోగ్యమే రైతుల సంపద" అని జీవాలా మనుగడతోనే రైతుల బతుకు, ఆర్థిక స్థితి ముడిపడి ఉన్నదని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పగడాల రవి గారు మరియు గ్రామ ఉప సర్పంచ్ గడ్డిగోపుల పరశురాములు గారు ఉమ్మడి మండల రేవల్లి, ఏదుల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లయ్య .తదుపరి నాయకులు గ్రామ పెద్దలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమే మార్గం









మత విద్వేషంతో రాజకీయాలు సమాజానికి నష్టం

ఉపాధి హామీ చట్టాన్ని కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్ర

జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలి.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**అక్షర విజేత ఖమ్మం:** దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలం ఒక్కటే మార్గం, కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే దేశ రక్షణ సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ వేడుకలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ. ఈ దేశ సంపద, వనరులు దోపిడీకి గురవుతుంటే స్వాతంత్రం తీసుకువచ్చి ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మకమైన రోజు డిసెంబర్ 28 వివరించారు. ఈ దేశంలో కొన్ని శతాబ్దాలుగా మతాలు, కులాలు ఎలాంటి భేదం లేకుండా కలిసి జీవనం సాగిస్తున్నాయి కొందరు రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు, విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందవచ్చు కానీ అది సమాజానికి తీరని నష్టం చేకూరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ దేశ సంపద, వనరులు కార్పొరేట్ వ్యవస్థలకు వ్యక్తులకు పంచడానికి కాదని అన్నారు. గొప్ప ఆశయంతో ఉపాధి హామీ పథకానికి లక్ష కోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే స్వాతంత్రం వచ్చి ఆరు నెలలు తిరగకముందే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులు ఆయనను భౌతికంగా నిర్మూలించారు కానీ ఆయన ఆలోచనను నిర్మూలించలేరని డిప్యూటీ సీఎం అన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం, ఈ పథకాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎండగట్టేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పేదల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ దేశానికి, రాష్ట్రానికి సమాజంలోని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేశాయో వివరించేందుకు జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలని డిప్యూటీ సీఎం కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి, కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచాలని, కండువాలు ధరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత ప్రజాస్వామ్య పునాదులపై, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశము ఎదగడానికి కారణమైన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఆనాటి నుంచి ఈరోజు వరకు పరిపాలనే కాకుండా సామాజిక మార్పునకు కూడా కాంగ్రెస్ పార్టీ పునాదులు వేసింది, అసమానతలు తొలగించి లౌకికవాదం, మహిళా సాధికరత, అంటరానితనం నిర్మూలన, ప్రతి పౌరునికి ఓటు హక్కు, తన ప్రభుత్వాన్ని తనే ఎన్నుకునే అవకాశాలను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అలాంటి గొప్ప పార్టీ పుట్టినరోజు ఈరోజు అని డిప్యూటీ సీఎం వివరించారు. దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనీసం గుండుసూది కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఆ పరిస్థితి నుంచి బయటికి వచ్చి హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే పరిస్థితి ఈరోజు వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని డిప్యూటీ సి ఎం అన్నారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేందుకు 20 సూత్రాల కార్యక్రమం, జమిందార్లు, జాకిర్దారులు, పెత్తందార్ల చేతుల్లో భూములు పెట్టుకుని పేదలకు నరకయాతన చూపిస్తుంటే భూ సంస్కరణల ద్వారా లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను బ్యాంకులు జాతీయం చేసి సామాన్యుడు కూడా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కలిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని డిప్యూటీ సీఎం అన్నారు. పాలనలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆర్టిఐ చట్టం, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని యుజిసి ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. నవోదయ విద్యాలయాలు, సైంటిఫిక్ టెంపర్ మెంట్ ఈ దేశంలో నిలబడేందుకు సైన్స్ మరియు టెక్నాలజీ ముందు భాగంలో ఉండాలని నెహ్రూ కాలం నుంచి రాజీవ్ గాంధీ వరకు అనేక వ్యవస్థలను ఈ దేశంలో ఏర్పాటు చేశారు అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలతో పోటీపడి ఎందుకు ఐఐటీలు, ఐఐఎంలు కాంగ్రెస్ పాలనలోనే స్థాపించబడ్డాయి, అమెరికాలోని ప్రముఖ టెక్ కంపెనీల సీఈవోలుగా భారతీయులు రాణిస్తున్నారు అంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఐఐఎం వంటి మేనేజ్మెంట్ సంస్థలే కారణమని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు, ప్రతి పౌరునికి ఆహారం అందించే నైతిక హక్కు వంటి చట్టాలు కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి అన్నారు. కూలి రేట్లు పెంచాలని ఈ దేశంలో దశాబ్దాలుగా ఉద్యమాలు, రక్తపాతం జరుగుతుంటే ఒక చుక్క రక్తపు బొట్టు కింద పడకుండా మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని ప్రతి గ్రామంలో తీసుకువచ్చి కనీస వేతనం 100 నుంచి 150 రూపాయల వరకు ఉండాలని చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీని అని డిప్యూటీ సీఎం అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశ నిలబడడానికి అవసరమైన రాజ్యాంగాన్ని అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే, పాకిస్తాన్ మయన్మార్ వంటి దేశాల్లో పరిపాలనను ఆర్మీ చేతిలోకి తీసుకోవడం, ప్రధానులు హత్యకు గురి కావడం వంటి సంఘటనలు జరుగుతుంటే మనదేశంలో మాత్రం ఎన్నికల తర్వాత ఎవరు గెలిస్తే వారు ఎటువంటి వివాదం లేకుండా అధికారం మార్పిడి జరుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటీ సీఎం తెలిపారు. ఓటు హక్కును రక్షించుకోవడం మనందరి బాధ్యత భారతజాతి ఔన్నత్యం కోసం కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరుగుతుంటే పార్లమెంట్లో బలం లేకపోయినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సాధికారత, బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న తలంపు, ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ ద్వారా నిధుల కేటాయింపు, ఒకరిని మరొకరు ప్రేమించుకుని అసమానతలు లేకుండా ఎదగాలనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశ సమగ్రత, సమైక్యత కోసం గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన ఇంచార్జి సుభాష్ ఎక్కర, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్,చోటా బాబా,వడ్డేబోయిన నరసింహారావు,యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం,యర్రం బాలగంగాధర్ తిలక్,దొండపాటి వేంకటేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, కన్నం వైష్ణవి ప్రస్సన్నకృష్ణ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రంగా జనార్ధన్,ముదుముంతల గంగరాజు యాదవ్, ముళ్ళపూడి సీతారాములు, భూక్యా సురేష్ నాయక్,కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,మట్టూరి వేంకటేశ్వరరావు, మరియు జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 'ఖాకీ' రాజ్యం

డిప్యూటీ సీఎం అండతో బరితెగించిన గూండాలు!

మధిరలో ఎమర్జెన్సీని మించిన అరాచకం..బాధితులపైనే అటెంప్ట్ మర్డర్ కేసులా? - మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న అధికార పార్టీ వేధింపులు!

దాడులు, దౌర్జన్యాలతో పాలన సాగిస్తారా? ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లను గౌరవించాల్సిందే!- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని, మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అండ చూసుకుని కాంగ్రెస్ గూండాలు బిఆర్ఎస్ కార్యకర్తలపై రక్తపాతం సృష్టిస్తున్నారని సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య వీరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మండిపడ్డారు. జిల్లాలో జరుగుతున్న దాడులు, పోలీసుల పక్షపాత వైఖరిపై వారు ఆదివారం ఖమ్మం లోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో అరాచకాల పర్వం కొనసాగుతోందని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసుల తీరుపై ధ్వజమెత్తారు. ప్రధానంగా రామకృష్ణాపురంలో బిఆర్ఎస్ కార్యకర్త పై దాడి చేసి కాలు విరగొట్టి, ఇదే గర్వంతో బిఆర్ఎస్ దిమ్మె కు కాంగ్రెస్ రంగులు వేస్తుందని పోలీసులకు దరఖాస్తు ఇచ్చినా కేసు లేదు కానీ, ఇదే మండలం కొదుమూరు గ్రామం బాధితులైన బిఆర్ఎస్ కార్యకర్తలపైనే తెల్లవారుజామున ఇళ్లలోకి చొరబడి అక్రమ కేసులు పెట్టడం ఏ రకమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తూ తలలు పగలగొట్టిన కాంగ్రెస్ శ్రేణులు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అండ చూసుకొని ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. బోనకల్ మండలం ఆళ్లపాడులో గెలిచిన సంతోషంలో ర్యాలీ చేస్తుంటే, కుంకుమ పడిందనే నెపంతో కాంగ్రెస్ గూండాలు బిఆర్ఎస్ కార్యకర్తల తలలు పగలగొట్టారని వారు తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో పోలీసులు దరఖాస్తుల తేదీలను మార్చి మరీ బిఆర్ఎస్ కార్యకర్తలపై అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైరాలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ముఖ్యంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దౌర్జన్యం పెచ్చు మీరుతోందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓటర్లను ప్రలోభపెట్టారని, తిగలబంజరలో గెలిచిన సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిస్తే బలవంతంగా కండువా కప్పి దౌర్జన్యం చేశారని విమర్శించారు. సర్పంచ్‌లను గౌరవించాల్సింది పోయి, బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఎన్నికల అనంతరం జింకలగూడెంలో బిఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు దాడులకు తెగబడ్డాయని, వీటన్నిటి వెనుక అధికార పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా ఉండాలి కానీ, కాంగ్రెస్ నాయకుల తాబేదార్లుగా వ్యవహరించడం మానుకోవాలని, బిఆర్ఎస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు గురించి వారు మాట్లాడుతూ, సాగులో ఉన్న నిజమైన రైతులను ఇబ్బంది పెట్టకుండా, యూరియా కొరతను తీర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ఇకనైనా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరాచకాలకు పాల్పడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బెదిరింపులకు మధిర ప్రజలు భయపడరని, అధికారం శాశ్వతం కాదు, ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుంది" అని వారు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ముదిగొండ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, వైరా నియోజకవర్గం నాయకులు ముత్యాల వెంకటాప్పరావు, పోట్ల శ్రీనివాస రావు, మధిర మండల రైతు నాయకులు చావా వేణుబాబు, చింతకాని మండల రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, ముదిగొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాము సిల్వరాజు, బోనకల్ బిఆర్ఎస్ నాయకులు వడ్డే నరేష్, మధిర నియోజకవర్గ యువజన అధ్యక్షులు కోన నరేందర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, కొదమూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు, ఉద్యమకారులు గుండ్లపల్లి శేషగిరి రావు, నాయకులు చిట్టి మోతు రాంబాబు, మహమ్మద్ రఫీ, నెమలి కిషోర్, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీపీ గౌస్ ఆలం



**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** కమిషనరేట్ వ్యాప్తంగా 44 చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు డ్యామ్ కట్ట, తీగల వంతెనపై వేడుకలకు అనుమతి లేదు. డీజేలు, బాణాసంచాపై పూర్తి నిషేధం..డ్రగ్స్ వాడితే జైలుకే! ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి. కరీంనగర్ పట్టణంలో నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**ప్రధాన నిబంధనలు మరియు భద్రతా చర్యలు:**

?డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: కమిషనరేట్ వ్యాప్తంగా 44 ప్రాంతాల్లో మున్సిపల్ పరిధిలో 33 చోట్ల, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి వాహనాలను వెంటనే సీజ్ చేస్తాం. ప్రతి పాయింట్ వద్ద 8-10 మంది సిబ్బంది బ్రెత్ అనలైజర్లు, బాడీ వార్న్ కెమెరాలతో విధుల్లో ఉంటారు. నిషేధిత ప్రాంతాలు: డిసెంబర్ 31 రాత్రి కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ కట్ట మరియు తీగల వంతెన పైకి వెళ్లడం, అక్కడ వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధించడమైనది. ఈ ప్రాంతాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ కొనసాగుతుంది. డీజేలు సౌండ్ పొల్యూషన్: వేడుకల్లో డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉంది. ధ్వని కాలుష్యానికి సంబంధించి ఫిర్యాదులు అందితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తాం. బాధితులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించవచ్చు. బాణాసంచా నిషేధం: బహిరంగ ప్రదేశాల్లో టపాసులు పేల్చడం నిషిద్ధం. ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపీసీ ప్రకారం కేసులు నమోదు చేస్తాం. డ్రగ్స్ పై నిఘా: నగర శివార్లలోని గెస్ట్ హౌస్‌లు, ఫాంహౌస్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాం. డ్రగ్స్ వాడకాన్ని గుర్తించేందుకు నార్కో టీమ్స్, శిక్షణ పొందిన జాగిలాలు డ్రగ్ డిటెక్ట్ కిట్లను ఉపయోగిస్తాం. పట్టుబడిన వారిపై ఎన్ డిపి ఎస్ చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తాం. మహిళా భద్రత: వేడుకల సమయంలో మహిళలను వేధించే ఆకతాయిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయి. ముఖ్య ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ మరియు పికెట్స్ ఏర్పాటు చేస్తున్నాం.

**సిపి విజ్ఞప్తి:**

నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దు. మద్యం మత్తులో వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయకండి. పోలీసులకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకండి అని సీపీ గౌస్ ఆలం కోరారు.

# మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్




**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపణ.. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ, ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్. తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక? తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని అత్తిబెలెలో ఇన్ఫోసిస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు. రాయితీపై పొందిన భూమిని నిర్దిష్ట ప్రయోజనానికి వాడనప్పుడు, దానిని వాణిజ్య ధరకు అమ్ముకునే హక్కు ఇన్ఫోసిస్‌కు లేదని, దాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కార్తీ చిదంబరం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తెలంగాణలోనూ అదే డిమాండ్ చేస్తున్నాం.. ఉద్యోగాల కల్పన వంటి ప్రత్యేక ప్రయోజనాల కోసం రాయితీలపై ఇచ్చిన భూములను అమ్మి, బంధువులకు లబ్ధి చేకూర్చే హక్కు ప్రభుత్వానికి లేదు. ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించి ప్రజల అవసరాలకు వాడాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, పేదలకు ఇళ్లు, పార్కులు, బస్ స్టాండ్లు, పార్కింగ్ కోసం ఆ స్థలాలు అవసరం అని కేటీఆర్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ, పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో గజం లక్ష రూపాయలు పలికే భూమిని కేవలం రూ.4,000కే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ సేల్ ఆఫర్, చూసి మోసపోవద్దని రియల్ ఎస్టేట్ డెవలపర్లను హెచ్చరించిన కేటీఆర్, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీ లో చేరిన బీజేపీ కాంగ్రెస్ యువత!






**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన చింతల కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ యువత మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. చేరిన కార్యకర్తలు పయ్యావుల రాజయ్య,పయ్యావుల కొమురయ్య,పయ్యావుల యాదగిరి, బైరి యాదగిరి, చింతల రాజు, జంపల్లి దేవరాజు, జక్కుల శివ,జిట్ట పరశురాములు, జిట్ట రాజు, బాకీ మల్లేశం, బంగారు కనకయ్య, జిట్ట కర్ణాకర్ బుట్టి ప్రభాకర్, నీల స్వామి, చిన్నోజి వేణు,చిన్నోజు నవీన్, ఏడే సందీప్, రేపాక శ్రీకాంత్, వరికోలు హరిప్రసాద్, మహమ్మద్ అన్వర్ పాషా, ఐరేని భరత్, సంపంగి ప్రశాంత్, రాగం లక్ష్మణ్, రాగం మహేష్, జిట్ట నవీన్, బిఆర్ఎస్ లో చేరారు.

## మంత్రులు వివేక్ వెంకట్ స్వామి,అజారుద్దీన్ తో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




**అక్షర విజయత,ప్ హైదరాబాద్ ప్రతినిధి:** నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు. కాంగ్రెస్ పార్టీ జాతీయోద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించి,దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది. నెహ్రూ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ, యుపిఎ ప్రభుత్వాలు చేసిన సంకరణలే ప్రపంచంలో భారత్ ముందుంది. 2004 లో సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆనాడు అనేక మంది మేధావులతో సంప్రదించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రజలు తిండి లేకుండా పస్తులు ఉండే పరిస్థితి ఉండకుండా ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. దీని ద్వారా పనిలేని రోజుల నుండి పని కల్పించి ప్రజల ఆర్థిక వ్యవస్థ రూపు మారింది. 2014 ఎన్నికల ఎజెండా లో బీజేపీ గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పింది. దానిని విస్తరించకుండా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించే ఈ చట్టంలో రాష్ట్రాల పై భారం మోపేలా 60:40 శాతం నిధులు ఉండేలా చేస్తుంది ఇప్పటికే రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపింది, మహాత్మా గాంధీ పేరు తొలగించి జీరాంజీ పేరు పెట్టారు. మహాత్మా గాంధీ,నెహ్రూ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ల పేర్లు చరిత్రలో లేకుండా చేయాలని చేస్తుంది. దానికి నిరసనగా ప్రతి గ్రామంలో గాంధీ ఫోటో లతో ప్రతి ఒక్కరు నిరసనలు తెలపాలి.అన్ని గ్రామ సభల్లో మొదటి గ్రామ సభలో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తీర్మానం కాపీ మోదీ కి పంపించాలి అధికారులు సహకరించాలి. ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేలా చేసిన ఈ బిల్లు పై వెనక్కి తీసుకోవాలి.

# గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాటం

**గ్రామీణ వైద్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపునివ్వాలి.**

**నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపీలను గుర్తించాలని డిమాండ్.**

**గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు.**






**అక్షర విజేత ఖమ్మం :** నిత్యం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారించేంతవరకు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలకు పైగా రాత్రి అనక పగలనక మారుమూల గ్రామాలలో సైతం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రామీణ వైద్యులకు గుర్తింపుని ఇచ్చేందుకుగాను పారామెడికల్ బోర్డు ద్వారా రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించి కొంతమందికి శిక్షణ ఇచ్చి కొంతమందికి శిక్షణ మధ్యలోనే ఆపివేశారని మరి కొంతమంది ఇంకా శిక్షణ చేయడానికి సిద్ధంగా ఉన్నారని వెంటనే వారందరికీ పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ఆర్ఎంపీలు గ్రామాలలో స్వేచ్ఛగా ప్రాథమిక వైద్యం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.ఆర్ఎంపీ,పి ఎంపిలకు మారుతున్న కాలానికి అనుగుణంగా రాబోయే జబ్బులపై క్వాలిఫై డాక్టర్లచే ప్రతి నెల శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలను కూడా తీర్చాలన్నారు.జనవరి మూడో వారంలో ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నెమలికొండమణికుమార్,నారపోగు సుదర్శన్,దొడ్డ పోలురాజు, మహబూబాద్ జిల్లా నాయకులు వీరస్వామి,మురళి,రమేష్,వీరభద్రం, సురేందర్,గోపి,బి రమేష్, బాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బొల్లబోయిన నర్సింగరావు, చింతలవెంకటేశ్వర్లు, దేవులపల్లి శ్రీనివాస్ ప్రముఖ న్యాయవాది సుగుణ రావు, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేట లో గాలిపటాల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

**నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు.?**




**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు సిద్దిపేట పట్టణంలోని వివిధ గాలిపటాలు మరియు మాంజా విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులు ఎవరూ కూడా నిషేధిత చైనా మాంజాను విక్రయించ కూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పశువులు, పక్షులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని, అలాగే వాహనదారులు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని, ఇలాంటి సంఘటనలు జరగకుండా పట్టణంలో వ్యాపారులు మాంజా ధారాలను విక్రయించరాదని సూచించారు. ఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. చైనా మాంజా వాడకం మరియు విక్రయం చట్టరీత్యా నేరం. దీనివల్ల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ప్రజల భద్రతకు అనుకూలమైన సాధారణ పత్తి దారాన్ని మాత్రమే ఉపయోగించాలని కోరడమైనది. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశాడమైనది. సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు అన్నారు.

# ఉపాధిహామీపథకంలో గాంధీ పేరు తొలగించడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన







**అక్షరవిజేత,రాయికోడ్:** పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై కేంద్రం ప్రభుత్వం వైఖరికి నిరసనగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు ఆధ్వర్యంలో మండలకేంద్రమైన రాయికోడ్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు గాంధీ చిత్రపటలతో పీఎం డౌన్ డౌన్,ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆడమ్ సంతోష్ కుమార్ పర్యటన



**అక్షరవిజేత సికింద్రాబాద్ :** కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం నియోజకవర్గ పరిధిలోని బౌద్ధనగర్ డివిజన్ కౌసర్ మజీద్ పలు ప్రాంతాల్లో సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆడమ్ సంతోష్ కుమార్ పర్యటించారు . అనంతరం సిసి రోడ్ మరియు ప్యాచ్ వర్క్ పనులు పై అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు డాక్టర్ స్వరూప రాణి, చక్రి, అమర్నాథ్, అనిల్, వహీద్, శిల్పా, రాజేందర్, శ్రీకాంత్, కల్పనా, లక్ష్మీ, బేగం తదితరులున్నారు

# జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

**అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు.**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి.**



**అక్షర విజేత ఖమ్మం:-** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించడం జరిగింది. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారందరికీ అందివ్వాలని, కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని, అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్





**అక్షరవిజేత,సికింద్రాబాద్ :** ఆదివారం సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడ గణపతి కాంప్లెక్స్ నందు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూబ్లిహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ తో కలిసి రోడ్లను పరిశుభ్రం చేశారు. అనంతరం ఎస్బిహెచ్ కాలనీ ఉషా ఎంక్లావ్ పలు ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులు అంటానే కాంగ్రెస్ తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్ లో బి జనార్ధన్ గౌడ్ ప్యానల్ గణ విజయం



**అక్షర విజేత,మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్ర మండలం డా,, ఏ ఎస్ రావు నాగర్ డివిజన్ సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఎన్నికలు జరిగాయి. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో మొత్తం 323 ఓట్ల కు గాను 273ఓట్లు పోలయ్యాయి. అద్యక్షులుగా జనార్ధన్ గౌడ్ 189 ఓట్లు, సహదేవ ఉప అద్యక్షులు 179 ఓట్లు, కార్యదర్శి పెద్ది నవీన్ కుమార్ 173 ఓట్లు, ఆర్గనైజర్ ఆంజనేయులు సాగర్ 172, పైళ్ల మధుసూదన్ రెడ్డి కి 93ఓట్లు తో గంటా గుర్తు తో పోటీ చేసి ప్రశాంత వాతావరణంలో గెలుపొందారు. అలాగే కాలనీ అసోసియేషన్ కోశాధికారి గా మాడ వెంకట్ రెడ్డి నీ గా మరియు కార్యవర్గ సభ్యులు 1) అంజయ్య గౌడ్ 2) రామ్ చంద్రరావు 3) చిన్నా యాదవ్ 4) ఎం ఎన్ చారి 5), మాధవ రావు ఎన్నుకోబడ్డారు.అలాగే ముఖ్య సలహా దారులుగా 1) బొజ్జా రాఘవ రెడ్డి 2) పెంటయ్యా గౌడ్ 3)దత్తు.4) మదన్ రావు,5) సి ఎం రావ్. కాలనీ లో ఈ ఎన్నికలతో మరింతా బాధ్యత పెరిగింది అని, కాలనీ వాసులు లకు మరింత చేరువగా, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని గెలిచినా ప్యానెల్ తెలిపారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకారం అందించినా సలహాదారుల కు, ఎన్నికలు నిర్వహించినా అధికారులకు ,కాలనీ వాసులకు గెలిచినా ప్యానెల్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అంజి ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఆత్మీయులు,శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా అంజి రాయికోడ్ లో కొలువుదీరిన భద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడిని దర్శించుకుని స్వామివారి ఆశీసులు తీసుకున్నారు అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఆత్మీయులు, శ్రేయోభిలాషులు తదితరులు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాపన్నపేట పాతూర్ వెంకటేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం



**అక్షరవిజేత,పాపన్నపేట** ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా పాపన్నపేట పాతుర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అందరూ శ్రీ స్వామి వారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకుంటే ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని భక్తుల ప్రఘాడ విశ్వాసం. పాపన్నపేట లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక అభిషేకాలు, అనంతరం ఉత్తర ద్వార దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు తిమ్మయగారి రవీందర్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన సుధాకర్ రెడ్డి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల కేంద్రమైన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలత పార్టీ జెండాను నాయకులు కార్యకర్తల సమక్షంలో అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పార్టీ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలుపుకొని,స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను నాయకులను తయారు చేసిన పార్టీ అని ,ఎందరో కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయాస్థాయిలో ఎదిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందరో ఉన్నారని, మనకు ప్రభుత్వం ఉన్నా లేకపోయినా, పార్టీ గెలిచినా ఓడిపోయిన మనకు అన్నిటికి పార్టీ జెండా మాకు అండ అనే లక్ష్యంతో పనిచేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని లోక్సభలో కుట్రపూరితమైన బిల్లును ఆమోదించి, మహాత్మా గాంధీ పేరును తొలగించాలని,పని దినాలు తగ్గించాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం ఉందని ఇది ఎంత మాత్రం ఆమోదయోగమైన ప్రక్రియ కాదని దీనిని వ్యతిరేకిస్తున్నట్లు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శీలం ప్రతాపరెడ్డి,శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల నూతన సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నూతన లేబర్ కోడ్స్










ఫిబ్రవరి 12 దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె

సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్

రెండో రోజు విజయవంతంగా సిఐటియు జిల్లా మహాసభలు.

**అక్షర విజేత ఖమ్మం:-** భారతదేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను మోదీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు అన్నారు. రెండో రోజు సిఐటియు ఖమ్మం జిల్లా మహాసభల ను ప్రారంభిస్తూ వారు మాట్లాడారు. నూతన కోడ్స్ సంఘటిత, అసంఘటిత కార్మికులకు శ్రేయస్సు, సంక్షేమం, భద్రత చేకూర్చకపోగా ఆచరణలో అవి వారి పాలిట సంకెళ్లు అవుతాయన్నారు. సంపద సృష్టికర్తలైన శ్రామికులను పెట్టుబడికి బానిసలుగా మార్చే చట్టాలనివిమర్శించారు. పెట్టుబడిదారులకు లాభాలు కురిపించటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చట్టాలలో కార్మికులకు రక్షణగా ఉన్నవాటిని తొలగించడాన్ని కార్మికుల హక్కులు హరించడమేనని ఎవరికైనా సులభంగా అర్థమవుతుందనీ తెలిపారు. ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోదీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహా జ్వాలలకు భయపడి వెనుకడుగు వేసిందనీ,, కానీ, బిహార్లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమయ్యాయి అన్నారు. ఖమ్మం జిల్లా మహాసభ భవిష్యత్తు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాలను అధిగమించేందుకు ప్రణాళికని రూపొందించుకొని మరిన్ని పోరాటాలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలని దేశవ్యాప్త సమ్మె - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ప్రస్తుతం అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్అమలు చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్న రోజునుంచే.. అంటే వేతన కోడ్ 2019లో ఆమోదించినప్పటి నుంచే కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నాయన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. కార్మిక లోకంపై జరిగిన ఈ దాడిని సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వ చర్య కార్మికుల బానిసత్వంలోకి నెట్టడానికి, వారి హక్కులను లాగేసుకోవడానికి తెచ్చిన ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్టు తెలియజేశారు. కార్మికులు భాగస్వాములై సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు సాంబశివరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వై విక్రమ్, పిన్నింటి రమ్య, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, చలమాల విఠల్ రావు, జిల్లా ఉపెందర్ , ముదాం శ్రీనివాసరావు, బి కోటేశ్వరి, బండారు యాకయ్య, ముత్తమాల ప్రసాద్, మరిగంటి తిరుమాలా చార్యులు, మల్లూరి చంద్రశేఖర్ జలారపు మంగమ్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ ఎస్సీఎస్టీ జాక్

జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

జిల్లా కన్వీనర్‌గా ములకలపల్లి సంగమేశ్వరరావు

కో-కన్వీనర్లుగా ఏడుగురు ఎంపిక





**అక్షర విజేత ఖమ్మం:** సమాజంలో 90 శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా బీసీ-ఎస్సీ-ఎస్టీ జాక్ జిల్లా కమిటీ పనిచేస్తుందని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని పూలే-అంబేద్కర్ మీటింగ్ హాల్‌లో ఆదివారం జిల్లా స్థాయి బీసీ%-%ఎస్సీ%-%ఎస్టీ జాక్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కమిటీతో పాటు మండల కమిటీల విస్తరణపై విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయంతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత డిసెంబర్ 23న డాక్టర్ విషారదన్ మహారాజు ఆధ్వర్యంలో ఎంపికైన జిల్లా కమిటీని ఈ సమావేశంలో అధికారికంగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పటివరకు రాజకీయంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం జాక్ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ వివరాలు

**జిల్లా కన్వీనర్ :**

ములకలపల్లి సంగమేశ్వరరావు

**కో-కన్వీనర్లు :**

యలమందల జగదీష్

బానోతు బద్రునాయక్

కొర్లపాటి రాఘవులు

దావ ముత్యాలరావు

జక్కుల రాజేష్

కటకం వెంకటలక్ష్మి

**జిల్లా కమిటీ సభ్యులు :**

లింగన్నబోయిన లక్ష్మణ్, రావుల హనుమంతరావు, బండి నాగేశ్వరావు, నాసబోయిన నరేష్, కంది రమేష్, ఆంతోని సురేష్, కర్నే రామారావు, ఆకారపు కోటేశ్వరావు, వాసం సైదులు, ఇనప అనిల్ కుమార్, మేడి బసవయ్య, బత్తుల వీరబాబు, నర్ల శేషయ్య ముదిరాజ్, ధారా వెంకయ్య, పీఆర్ దేవి, ఆర్కే నాయుడు, అనిక నాగేశ్వరరావు యాదవ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి మండలంలో బీసీ-ఎస్సీ-ఎస్టీ జాక్ కమిటీలను బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమం చేపడతామని తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

అమ్మవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

వనదుర్గాదేవి కి ఘనంగా బోనాలు

**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి ఆదివారం రోజు భక్తులు పోటెత్తారు. వనదుర్గమ్మ వివిధ రకాల పూలతో శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం, గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ ల నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. డప్పుచప్పులు... బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు,నిమ్మకాయలు, స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు.



కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు



ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.


## పెంపుడు పుంజుకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన యజమాని

**అక్షర విజేత ఎర్రుపాలెం:** విశ్వాసానికి మారుపేరు కుక్క అంటారు అదే కోవాలో ఒక యజమాని పెంపుడు పుంజు ఆ విశ్వాసంతో తన ఇంటికి కాపుల రక్షక భటుడు ల మారి ఆత్మరక్షణ ఇచ్చిన కోడిపుంజు అకాల మరణానికి యజమాని తల్లడిల్లి వినూత్న రీతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించి పుంజు రుణం తీర్చుకున్నాడు. వివరాల్లోకెళ్తే ఎర్రుపాలెం మండల కేంద్రమైన ఎస్సీ కాలనీ(రామచంద్రపురం) గ్రామానికి చెందిన వేల్పుల మోహంతుబాబు (అక్షర విజేత రిపోర్టర్) గత మూడు సంవత్సరాల క్రితం కోడి పిల్లల అమ్మే వారి నుంచి పది కోడి పిల్లలను కొనుగోలు చేయగా వాటిలో ఈ వాతావరణానికి తట్టుకోలేక అనతి కాలములోని 9 మృత్యువాత పడగా ఒకటి మాత్రమే బ్రతికింది దానిని అతి జాగ్రత్తగా, సున్నితంగా ,ప్రేమగా, గోముగా పెంచుకొని సాగుతున్న తరుణంలో కొంత వయసు వచ్చిన తర్వాత మనుషుల మీద దాడి చేయటం, తీవ్రమైన ఆగ్రహంతో విరుచుకు పడటం, ఎర్ర చీర చూసిన దాడి చేయడం ప్రారంభించింది. దాని చేష్టలకు ఇంటికి రక్షణ కుక్కలాగా కాపలా విశ్వాసంతో ఉంటుందని గుర్తించిన యజమాని దానికి కొన్ని మెలకువలు నేర్పి రోజు బండిపై వాకింగ్కు తీసుకెళ్లటం రమ్మంటే రావడం బండి ఎక్కమంటే ఎక్కటం కొన్ని వింత చేష్టలు చేయటం జరిగింది. ఈ క్రమంలో ఇంటి సమీపంలోనే ప్రజల పై దాడి చేసేది ఇంటిలోనికి రావాలంటే పుంజును కట్టేశారా అని అడిగి వచ్చేవారు. సహజంగా మీ ఇంట్లో కుక్క ఉన్నదా అని అడిగి లోపల కు వచ్చేవారు కానీ విచిత్రంగా కోడిని కట్టేసారా అని అడిగి మరి లోపల కు రావడం వింత గొలిపే ఆశ్చర్యకరమైన విషయం. ఈ ప్రక్రియ మూడు సంవత్సరముల నుంచి ఇంటికి ఆత్మరక్షణగా ఉంటుంది. ఇరుగుపొరుగువారు ఇతరులు ఇంటికి రావాలంటేనే భయపడే విధంగా కోడిపుంజు తయారైందని చెప్పటంలో అతిశయోక్తి కాదని ,మా ఇంటికి రక్షణ కోడిపుంజుని యజమాని మొహంతు బాబు సంతోషం వెలిబుచ్చారు. ప్రతిరోజు బండిమీద వాకింగ్ తీసుకెళ్లటం కి బండి ఎక్కమంటే ఎక్కటం దిగమంటే దిగటం చాలా ఆశ్చర్యకరమైనటువంటి వింత గొలిపే విధంగా తయారైందని తెలిపారు. దీని ఆహారం అన్నము, టీ డికాషన్, కాకరాకు మాత్రమే ఆహారంగా స్వీకరించేదని అనుకోని రీతిగా కుక్కల దాడిలో ఇటీవల గాయపడి రెండు రోజులు తీవ్ర అస్వస్థతకు గురై ఆదివారం ఉదయం పది గంటలకు మృత్యువాత పట్టంతో విచారం వ్యక్తం చేశారు. మృతిచెందిన



కోడిపుంజును చూసి కుటుంబ సభ్యులు పెంచిన మమకారంతో తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో సతీమణి వేల్పుల వీర కుమారి (అంగన్వాడి టీచర్ ఎర్రుపాలెం) కుమార్తె వేల్పుల మనిషా, నాయనమ్మ దేవరకొండ కుమారి, మనవరాలు ఆరాధ్య, దేవరకొండ ఆచారి అంతిమయాత్రలో పాల్గొని భూస్థాపితంచేసి కొబ్బరికాయలు కొట్టి, పూలు, బొక్కాయిలు చల్లి ఘనంగా నివాళులర్పించారు.





## గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి

# నిరంతరం కృషి చేస్తా సర్పంచ్ రాజు నాయక్



ఉప్పుగడ్డ తాండ గ్రామాన్ని
ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా
ప్రభుత్వం అందించే సంక్షేమ
పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం
నూతన గ్రామపంచాయతీ
భవనం కోసం ఏర్పాటు కు కృషి చేస్తా
ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్

**అక్షర విజేత మహేశ్వరం :** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం అని ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తోపాటు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు. గ్రామ ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎంతో కాలంగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న సొంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని మా గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని లేని వారు కూడా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం లక్ష్యం అన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మా గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అలాగే గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు సిసి రోడ్లు, డ్రైనేజ్,వాటర్, గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు.

# అటవీ, వన్యప్రాణి నేర కేసులలో దర్యాప్తు,అభియోగాలను బలోపేతం చేయుట







అటవీ శాఖ ప్రాసిక్యూషన్ డిపార్టుమెంట్ మధ్య నిర్వహించిన పరస్పర సమావేశంపై పత్రికా ప్రకటన %-% సంబంధించి.

అటవీ శాఖ కార్యాలయం జిల్లా అటవీ అధికారి ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా అటవీ అధికారి అధ్యక్షతన, 27.12.2025 న ఒక పరస్పర సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖమ్మం అటవీ విభాగాధికారి, అటవీ శాఖ లీగల్ సెల్ బృందం, ఖమ్మం మరియు ఇన్‌చార్జ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఎ. శంకర్ , అలాగే ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అటవీ మరియు వన్యప్రాణి నేర కేసుల నమోదు, సరైన విధంగా దర్యాప్తు నిర్వహణ, మరియు సంబంధిత న్యాయస్థానాల్లో సమర్థవంతమైన అభియోగాలపై విస్తృతంగా చర్చించబడింది. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కేసుల నిర్వహణలో ప్రతి దశలో అటవీ శాఖ అధికారులు అనుసరించవలసిన విలువైన న్యాయ సూచనలు, ప్రాయోగిక సలహాలు మరియు అభిప్రాయాలను తెలియజేశారు. ఎన్‌క్రోచ్‌మెంట్, వన్యప్రాణి మరియు అటవీ నేర కేసులలో గరిష్ట దోష నిర్ధారణ శాతం సాధించుటకు, అటవీ మరియు వన్యప్రాణి చట్టాల సంబంధిత నిబంధనలను సరైన విధంగా అమలు చేయడం, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడం, డాక్యుమెంటేషన్ మరియు సాక్ష్యాల సేకరణను బలోపేతం చేయడం, అలాగే విచారణ సమయంలో గమనించబడే విధానపరమైన లోపాలను సరిదిద్దడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించబడింది. గౌరవనీయ న్యాయస్థానాల ముందు కేసులను సమర్థవంతంగా ప్రస్తావించేందుకు అటవీ శాఖ మరియు ప్రాసిక్యూషన్ డిపార్టుమెంట్ మధ్య సన్నిహిత సమన్వయం అవసరమని సమావేశంలో నొక్కి చెప్పబడింది. ఈ సమావేశం చివరలో, ప్రాసిక్యూషన్ డిపార్టుమెంట్ వారు అందించిన సూచనలు మరియు న్యాయ సూచనలను అమలు చేయడం ద్వారా అటవీ మరియు వన్యప్రాణి నేర కేసుల నాణ్యతను మెరుగుపరచి, దోష నిర్ధారణ శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని నిర్ణయించబడింది. తద్వారా అటవీ మరియు వన్యప్రాణి సంపద యొక్క సమర్థవంతమైన రక్షణ మరియు సంరక్షణకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో సమావేశం ముగిసింది.

# రాఘవేంద్ర కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పర్యటించారు. కాలనీవాసులు తమ ప్రాంతంలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్, విద్యుత్ స్తంభాలు, కుక్కల బెడద వంటి సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని రాఘవేంద్ర కాలనీవాసులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పి. సత్యనారాయణ రెడ్డి, జానారెడ్డి,మాజీ కాంటెస్ట్ కార్పొరేటర్ గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, రవీందర్, ప్రసాద్, శ్రీధర్,మాజీ కార్పొరేటర్ స్వర్ణ గంటి, గంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, భీమిడి జంగారెడ్డి, పెద్దబావి మహేంద్ర రెడ్డి, నందినేని నరేందర్ రెడ్డి, కర్రే బల్వంత్, పుట్టగల సంతోష్, చిత్రం సాయి, గీత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉద్యమంలో కాంగ్రెస్ దే ముఖ్య పాత్ర

# కె.ఎల్.ఆర్ జాతీయ ఉద్యమంలో కాంగ్రెస్ దే ముఖ్య పాత్ర కె.ఎల్.ఆర్





**అక్షర విజేత :** బ్రిటీషర్స్, రాజుల పాలనకు చరమగీతం పాడి.. ప్రజాస్వామ్యం తెచ్చిందే హస్తం భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్రను కాంగ్రెస్ పార్టీయే పోషించిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.ఇవాళ 140వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాలాపూర్ చౌరస్తా, ఆర్కేపురం, సరూర్ నగర్ ప్రాంతాల్లో మూడు రంగుల జెండాను పార్టీ శ్రేణులతో కలిసి కిచ్చెన్న ఎగరేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్,మాట్లాడుతూ..విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ కార్యకలాపాల్లో భారతీయుల పాత్ర లేకుండా బ్రిటీష్, రాజులు, నిజాం నవాబుల పాలన కొనసాగిందని గుర్తు చేశారు.తుపాకులతో కాకుండా అహింస సిద్ధాంతంతో స్వాతంత్ర్య సాధించాలని నాటి కాంగ్రెస్ పెద్దలు భావించి ఉద్యమించారని లక్ష్మారెడ్డి, చెప్పారు.ప్రజాస్వామ్యాన్ని తెచ్చిందే కాంగ్రెస్... రాష్ట్రం, దేశంలోనే సాగునీటి ప్రాజెక్టులను కట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వాలు అని తెలిపారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు బీజేపీ కేంద్ర నాయకత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.బీదలు, బడుగు బలహీన వర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# రాయని గూడెం గ్రామంలో సర్పంచ్

# గుండు రామాంజి కి సన్మానం



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** గరిడేపల్లి మండల లోని రాయని గూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం గుండు రామాంజి సర్పంచ్‌ను 1992 బ్యాచ్ టెన్త్ క్లాస్ పాత విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత మిత్రులు అందరూ ఒక్కచోట చేరి, తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. టెన్త్ క్లాస్ చదివిన రోజుల్లోని అనుభవాలు, ఉపాధ్యాయుల బోధనలు, స్నేహ బంధాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. సర్పంచ్ గుండు రామాంజి మాట్లాడుతూ, తన విద్యాభ్యాస కాలాన్ని గుర్తు చేసుకుంటూ పాత స్నేహితులతో మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతయ్య, అందే సత్యం, మేకల సత్యనారాయణ, ముస్తఫా, సతీష్, వీరబాబు, సునీత, పద్మ, దనలక్ష్మి, నాగమణి, ఆదిలక్ష్మి, నిర్మల, శారద, మంగమ్మ, ఒక్కడుపు గురవయ్య, నరసయ్య, నరసింహ చారి, యాదగిరి రెడ్డి, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, నాగయ్య, అంజయ్య, శ్రీను, కోటయ్య, రామకృష్ణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ స్నేహబంధాలను మరింత బలపరుచుకున్న ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు

# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి

కొత్త గూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకు ఆర్టిజన్ ల విజ్ఞప్తి,



**అక్షర విజేత,గణపురం:** గణపురం విద్యుత్ కేంద్రాలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువెళ్లాలని ఆదివారం కొత్తగూడెం,ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ,ఏఐటీయూసీ హెచ్-64 యూనియన్ ఆర్టిజన్ కార్మికుల వినతి పత్రం అందించారు.గత 9 ఏళ్లుగా ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సంస్థ లలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగావిధులునిర్వహిస్తున్నప్పటికీ వారిని రెండో శ్రేణి కార్మికులుగాచూస్తున్నారన్నారు.వారిని రెగ్యులర్ పోస్ట్ లలో వారి వారి అర్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని, విజ్ఞప్తి చేశారు. ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింప జేయాలనీ,గ్రేడ్ చేంజ్ చేయాలని, ఈపిఎఫ్ సీలింగ్ ఎత్తి వేయాలని, జెన్కో లో పనిచేస్తున్న వారికిక్వార్టర్స్ సౌకర్యంకల్పించాలని రెగ్యులర్ ఉద్యోగులతో సమానం గా లీవ్ బెనిఫిట్ ఇప్పించాలని, హెల్త్ కార్డు లో రోబోటిక్ ట్రీట్మెంట్ కు అవకాశం కల్పించాలని వినతి పత్రం అందించారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ హెచ్ -64 రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అల్లం ఓదెలు, ఉపాధ్యక్షులు కుంట మహేందర్, రాష్ట్ర నాయకులు, యాదండ్ల దేవేందర్, రీజినల్ అధ్యక్షులు కోల శ్యామ్, రీజినల్ కార్యనిర్వాహక అధ్యక్షులు సిరిగినేని ధర్మారావు, రీజినల్ కార్యవర్గ సభ్యులు మేకల రాజ్ కుమార్, ఎండి సమీర్, చిట్టెపు అశోక్ రెడ్డీ, బండారి నగేష్, అల్లం వేణు, బండి రాజు, బుర్రి సందీప్, గూడెపు సుధాకర్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకంగా ఉపాధి

## పథకం చట్టం మార్పుపై కాంగ్రెస్ పార్టీ నిరసన



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ఏఐసీసీ, టీపీసీసీ, డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్,శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కేంద్రప్రభుత్వం దాదాపు 19సంవత్సరాలు దిగ్విజయంగా దేశవ్యాప్తంగా ప్రజా పథకం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకం కొనసాగింపులో భాగంగా మహాత్మ గాంధీ పేరును మార్పు చేస్తూ వికసిత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్అజీవికకమిషన్(విబిజి-రామ్జి)గా,కేటాయింపులలో మార్పు వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ ఆజీవి కమిషన్ గా (వి బి జి-రామ్జిచేస్తున్నందుకు అన్ని(బిజెపి)ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలోగణపురం మండలంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ,వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, యువకులు పాల్గొనడం జరిగింది.

# అలరించిన ఫెమి 9 ఉమెన్స్ క్లబ్ ఫ్యాషన్ షో



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ర్యాప్ వాక్ కేవలం ఫ్యాషన్ కోసం కాదని మహిళల్లో ఆత్మ విశ్వాసం, ధైర్యం,ఆలోచనల్లో మార్పుకు శ్రీకారం చుట్ట నుందని సుధా నాయుడు స్పష్టం చేశారు. బేగం పేట్ ఫ్యామిలీ వరల్డ్ లో ఫెమి 9 ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యూటీ ఫ్యాషన్ మీట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలకు గౌరవవం,అవకాశాలు కోసం కావల్సిన వేదిక అవసరమని తెలిపారు. ఆత్మ విశ్వాసానికి ప్రతీకగా అందాల భామల ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఫ్యాషన్ షో అంటే కేవలం అందం కాదు ఆత్మవిశ్వాసం గౌరవానికి ప్రతికని నిరూపించారు. ఈ ఫ్యాషన్ షోలో మహిళలు పిల్లలు తినే చర్లు ధైర్యంగా రాంప్ వై నడిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆత్మవిశ్వాసంతో నిజమైన గ్లామర్ నింపారని సుధా నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫ్యాషన్ షోలో విజేతగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెమినైన్ ప్రెసిడెంట్ అను, వైస్ ప్రెసిడెంట్ హేమ, సెక్రటరీ విజయ, ఫౌండర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండల కేంద్రంలో

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిమరి రంగనాథ్ గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ఉపసర్పంచ్ మాతంగి సంజీవ , గారకుంట తండా సర్పంచ్ రమేష్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి పాల్గొన్నారు. అలాగే గ్రామ శాఖ అధ్యక్షుడు కానుగు హుస్సేన్, గడేపల్లి మండల వాణిజ్య సెల్ అధ్యక్షుడు ఓరిగంటి వీరస్వామి, గట్టి గొప్పల లక్ష్మారెడ్డి, గట్టి గొప్పల కృష్ణారెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, పెండెం కాశయ్య, కర్నే లక్ష్మీనారాయణ, మచ్చ హుస్సేన్, మచ్చ నాగేష్, మచ్చ శీను, గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ చరిత్ర, త్యాగాలు, ప్రజాస్వామ్యానికి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు

### కంటోన్మెంట్ కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనం మరియు 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ కాలనీకి సంబంధించిన అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చినందుకు కాలనీ వాసులు ఎంపీ ఈటల రాజేందర్‌ను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పలు విజ్ఞాపన పత్రాలను కూడా ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సభ్యులు నర్మద మల్లికార్జున రూపొందించిన 10 నెలల్లో 15 కోట్ల అభివృద్ధి అనే వీడియోను ప్రదర్శించారు. అనంతరం అభివృద్ధి నివేదికతో పాటు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 నెలల్లో కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి సుమారు 15 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, పార్కుల ఆధునీకరణ పనులు చేపట్టామని చెప్పారు. బ్రిడ్జి కోసం భూసేకరణకు వచ్చిన 303 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లకుండా కంటోన్మెంట్ బోర్డుకు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ నిధులతో డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి చేపడతామని స్పష్టం చేశారు. అలాగే కంటోన్మెంట్‌లో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, పూర్తి స్థాయి పాలకమండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ

### పీజేఆర్‌కు నివాళులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోయినపల్లి పంప్ హౌస్ వద్ద ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు కొమ్మగోని మారుతీ గౌడ్ నాయకత్వం వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశ సేవలో 141 ఏళ్లు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పార్టీ చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం దివంగత నేత పీ. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిచ్కుందలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బిచ్కుంద మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండా ఆవిర్భవించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశంలో అనేక మార్పులు వచ్చాయని, గ్రీన్ రెవల్యూషన్, వైట్ రెవల్యూషన్ వంటి కార్యక్రమాలతో వంటి కార్యక్రమాలతో దేశాన్ని మార్చాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు మతం పేరుతో ఓట్లు అడగలేదని ప్రజలను ఐక్యమత్యం చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల గురించి పోరాటం కాదని, దేశం గురించి కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవి పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు యోగేష్ సెట్, సర్పంచ్ తుకారాం, యువ నాయకులు భాస్కర్ రెడ్డి, దర్పల్ సంతోష్, సాయిని బస్వరాజ్, బొగడ మీది సాయిలు, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లాలో ఘనంగా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ జిల్లాలో పలు ప్రాంతాల్లో భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్ మాట్లాడుతూ, 1885 డిసెంబర్ 28న భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన నాటి నుంచి భారత స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావడం, అనేక ప్రభుత్వ సంస్థలను స్థాపించడం, వ్యవసాయ విప్లవానికి బాట వేయడం వంటి చారిత్రాత్మక సేవలు కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. అదేవిధంగా ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీల వంటి ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు ద్వారా దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేసిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్య పోరాట సమయంలో మరియు స్వాతంత్ర్యం అనంతరం దేశానికి కాంగ్రెస్ పార్టీ అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివని దీపక్ జాన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ చరిత్ర, త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు.

# మేడ్చల్ లో ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో..





**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్లో మాజీ సిఎల్పీ నేత పి జనార్ధన్ రెడ్డి పిజెఆర్ వర్ధంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం,మాజీ సి ఎల్పీ నేత పి జనార్ధన్ రెడ్డి పిజెఆర్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి,మాజీ సి ఎల్పీ నేత పి జనార్ధన్ రెడ్డి పిజెఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి పాల్గొన్న మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ సందర్భంగా సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్,అంబేద్కర్ వంటి మహానుభావుల ఆలోచనలతో ముందుకు సాగిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేస్తూ ప్రజాస్వామ్యం,లౌకికత్వం,సామాజిక న్యాయం,సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలని,పేదలు,రైతులు,కార్మికులు, మహిళలు,యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు.నేటి పరిస్థిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ,మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెవిటి ప్రేమలత,వినోద,మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,జంగా హరికృష్ణ యాదవ్,పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బత్తుల మధుకర్ యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగరేణి పోచయ్య,సద్ది సంజీవరెడ్డి,కనకాల శివ కుమార్ బిపిటి రాజు,కాలేరు శ్రీకాంత్ వంజరి,రామన్నగారి సంతోష్ గౌడ్,మెట్టు వెంకట్ రాంరెడ్డి,తుడుం యాదయ్య,పంజగారి ఆంజనేయులు,మేకల రాజశేఖర్ రెడ్డి,గర్దాస్ నరేందర్,దాత్రిక లింగం వంజరి,చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,దుబ్బ రామస్వామి ముదిరాజ్,వేముల రంజిత్ రెడ్డి,చంద్రయ్య గౌడ్,సత్తిరెడ్డి,టైలర్ రాజు గౌడ్,పత్తి శంకర్,గణేష్,కృష్ణ,పత్తి ఆంజనేయులు,చెవిటి అవినాష్ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ చైర్మన్లు,మాజీ సర్పంచ్లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ డైరెక్టర్లు,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ,ఎస్సీ సెల్,బీసీ సెల్,మైనారిటీ,ఎస్టీ సెల్,సేవాదళ్ విభాగాల నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నందుపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగ అభివృద్ధి చేస్తా సర్పంచ్ దేశపాగ నరసింహ

### గ్రామంలో యువతకు ఉపాధి కల్పించడానికి కృషి చేస్తా సర్పంచ్ నరసింహ



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ, అన్నారు. ఈ సందర్భంగా నందు పల్లి నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తాం గ్రామంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే నేను మా ఉపసర్పంచ్. వార్డ్ మెంబర్ అందరం కలిసి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలు పెళ్లికి పెళ్ళికొడుకు అయితే పుస్తెమెట్టలు. ఆడపిల్ల అయితే ఆర్థిక సాయం. స్మశాన వాటిక. గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్. నందు పల్లి నుండి నాగారం రోడ్డు వేయిస్తానని. ఎవరైనా గ్రామంలో చనిపోతే మా గ్రామ పంచాయతీ నుండి సాయం చేస్తాం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. సమస్యలపై ప్రత్యేక అధికారులతో చర్చిస్తామని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటామని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమై నా లక్ష్యం అని సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ . ఎజాస్ . వార్డ్ మెంబర్స్ . సంతోష్. యాదమ్మ. మహేందర్. స్రవంతి. తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ కాంగ్రెస్ వార్డు%-%4 అధ్యక్షుడు దుడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భవనీ సుందర రాజన్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ మహిళా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా భవనీ సుందర రాజన్ మాట్లాడుతూ, 141 ఏళ్లుగా దేశ ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. అనంతరం దుడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజలకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రపంచ పటంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. సేవాభావంతో పనిచేసే నాయకులకు వేదికగా నిలుస్తూ కష్టపడే కార్యకర్తలను గుర్తించే పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ సాంబశివ, ధర్మకర్తలు శివానంద్, కార్తీక్, రామకృష్ణ, బద్రీనాథ్, సంధ్య అమర్నాథ్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు సంతోషి, ధనశ్రీ, సురేఖ, గంగా, శ్రీకాంత్, వాసుదేవ్, రాజశేఖర్, యాదగిరి, కిరణ్, బాబు అన్నా, మహేష్, విజయ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా సత్యసాయి సేవా సమితి 'ప్రేమ ప్రవాహిణి' రథోత్సవం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అల్వాల్‌లో భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రేమ ప్రవాహిణి' రథోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్తులు, కాలనీ సభ్యులతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించిన 'మానవ సేవయే మాధవ సేవ' అనే సిద్ధాంతం ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సేవ, ప్రేమ, త్యాగం వంటి విలువలతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడమే సత్యసాయి బాబా సందేశమని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ రథోత్సవంలో బీజేపీ నాయకులు చింతల మాణిక్య రెడ్డి, మాధవే, కృష్ణా రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, శేఖర్, వినయ్ శంకర్, లక్ష్మణ్, సుజాత, అజయ్ రెడ్డి, పద్మిని, మురళి, శ్రీనివాస్ వర్మ, సూర్య, వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుల సమీక్ష సమావేశం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశానుసారం, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు, జిల్లా ఉపాధ్యక్షులు యోగేష్ సేట్ జుక్కల్ నియోజకవర్గ యువజన సమీక్ష సమావేశం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, గ్రామస్థాయి నుండి మండల,బినియోజకవర్గ స్థాయి వరకు కమిటీలను చురుకుగా పని చేయించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై విస్తృతంగా చర్చించారు. యువ నాయకులు కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డిజన్ లో ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ దినోత్సవ వేడుకలు

### డివిజన్ అధ్యక్షుడు కొబ్బరి నాగ శేషు ఆధ్వర్యంలో..



**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలో ని కాప్రా డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు కొబ్బరి నాగా శేషు ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పాల్గొన్నవారు డివిజన్ అధ్యక్షుడు కొబ్బనూరి నాగ శేషు, నరేందర్ గౌడ్, విట్టల్ నాయక్, తోటకూర శ్రీకాంత్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని వారితో విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం నాగశేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కీ వచ్చిన తర్వాత పథకాలు అమలు చేయడంలో విజయవంతమైందని ముందు ముందు కూడా మరెన్నో పథకాలు తీసుకోవచ్చి ప్రజల అవసరాలు తీర్చే విధంగా అమలు చేస్తామని చెప్పుకొచ్చారు.

# పులిమొక్త గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సర్పంచి జగదీష్ కుమార్

### గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ జగదీష్ కుమార్

### సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పులి మక్త గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని పులి మక్త గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిచిన వెంబడే కొందరి దాతల సహాయంతో వీధిలైట్లు ఏర్పాటు చేశాను అలాగే పులి మక్త గ్రామం నుండి ఆడపడుచులు కానీ వృద్ధులు కానీ వేరే గ్రామాలకు వెళ్లాలంటే. అలాగే స్కూల్ విద్యార్థులు వేరే స్కూల్ కు గాని కాలేజీకి వెళ్లాలన్నా బస్సు సౌకర్యం లేదు అలాగే రోడ్డు బాగాలేదు ఈ సమస్య వెంబడే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా గ్రామానికి బస్సు సౌకర్యం రోడ్డు వేయిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నా పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని. గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం పులిమక్త గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా .గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్ అన్నారు.

# శివంపేటలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించిన తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త!

**సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు ప్రత్యేక కృషి!!**





**అక్షర విజేత,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలో గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే దిశగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్ గ్రామ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మురికి కాలువల శుభ్రపరిచే పనులు విస్తృతంగా చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల వెంట ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు నీరు తొలగిస్తూ సమగ్ర పరిశుభ్రత కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే ముందస్తుగా చర్యలు తీసుకుని కాలువలను శుభ్రపరచడంతో పాటు చెత్తను సక్రమంగా తరలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకమండలి సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. కాలువలను శుభ్రం చేశారు. గ్రామంలో పరిశుభ్రత పనులు ఒక్కరోజుతోనే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగిస్తామని పాలకమండలి సభ్యులు తెలిపారు. అలాగే గ్రామస్తులు కూడా చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా సహకరించాలని సర్పంచ్ కోరారు. ప్రజలు%-%పంచాయతీ కలిసి పనిచేస్తేనే శివ్వంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజారోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారు ఆసియాలో విస్తరించి ఉన్న సమయంలో 1885 లో డిసెంబర్ 28వ తేదీన ఏర్పడిన మొట్ట మొదటి జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 1920 నుండి కాంగ్రెస్ పార్టీ గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర కాంగ్రెస్ పార్టీ పోషించిందని, గాంధీ,అంబేడ్కర్, కాంగ్రెస్ పార్టీ ఉండి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులు అని,భారత స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి నడిపిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఇప్పటివరకు 17 సార్లు లోకసభ ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 10 సార్లు విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కువ సంవత్సరాలు సుమారు 49 సంవత్సరాలు దేశాన్ని పాలించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశం గుండు పిన్ను కూడా తయారు చేయలేని స్థితిలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. దేశం రాకెట్లు తయారు చేస్తూ ప్రపంచ దేశాలతో పోటీపడుతుంది అంటే కేవలం ఆది కాంగ్రెస్ పార్టీ ప్రధానులు చేసిన దీర్ఘకాలిక ప్రణాళిక వల్లనేనన్నారు.కానీ దేశ దేశ స్వాతంత్ర్యం లో ఉనికే లేని బీజేపీ ఈ రోజు దేశంలో తమ వల్లనే అభివృద్ధి చెందుతుంది అని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో బీజేపీ దేశానికి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామన్నారు. అనంతరం బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకే కాంగ్రెస్ పార్టీ అవతరించిందని, దేశాభ్యున్నతికి అనిర్వచనీయమైన సేవలు అందించిందని పేర్కొన్నారు. దేశ సమగ్రతకు కాంగ్రెస్ పాటుపడిందన్నారు. మహాత్మాగాంధీ స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి, లౌకికవాదం కోసం, భారతదేశ ఐక్యత కోసం,సుపరిపాలన కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు శ్రమించిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత,యూత్ కాంగ్రెస్ విపుల్ గౌడ్, వేణు రాజ్, నరాల రత్నాకర్, లింగం, రాజా నరేందర్ గౌడ్, శ్రీనివాస్,మీసాల సుధాకర్, వినయ్, మెయిన్, కేశ మహేష్, ఈసా,ఎజాజ్,సుభాష్ జాదవ్ ,కుద్దుస్, బలరాం,శివ,సంగెం సాయిలు,శ్రీశైలం,మాజీ మేయర్ సుజాత, పోల ఉష, చంద్రకళ, విజయలక్ష్మి, మీనా, బాల నర్సయ్య , పురుషోత్తం, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**అక్షర విజేత,మల్లాపూర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం మల్లాపూర్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ ఎస్వి నగర్ కాలనీ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ అడ్వైసర్ పీజీ సుదర్శన్,జిల్లా మాజీ ఓబీసీ సెల్ చైర్మన్ బొంగొని ఉమేష్ గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సద్గుణ రావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,దంతూరి రాజు గౌడ్,మెరుపుల బాలరాజ్, కోయలకొండ రాజేష్,, ఎస్వికిట్టు, పర్వతాలు, ధనుంజయ్, నుస్రత్ ఖాన్, శివరాజ్, ఖయ్యూమ్, లక్ష్మీపతి, శ్రీనివాస్, ఫిరోజ్, సురేష్, జానీ, మోహన్, శేఖర్, నాగరాజ్, సందీప్, మహేష్, ప్రవీణ్, అక్బర్, అన్వర్, శివ, నరేష్, సాయి, తదితరులు. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటిఅధ్యక్షులు కప్పరా సాయి కిరణ్ గౌడ్,మల్లాపూర్ ఎస్టి సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్,మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్ గౌడ్,ఉపాధ్యక్షులు జోష్ విక్టర్,జానీ భాయ్,సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్,కార్యదర్శి రుపేందర్ రెడ్డి.మహిళా నాయకురాళ్లుజమీలా బేగం,నిర్మల రెడ్డి, శైలజ, సోనీ, శ్రావణి గౌడ్,ఇష్రాత్ బానో,ఇంతియాజ్ బేగం. మల్లాపూర్ కాంగ్రెస్ అభిమానులు, స్థానికులు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనవరి 11న మున్నూరు కాపు సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జనవరి 11న ఆదివారం ఉదయం 12 గంటలకు నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నూతనంగా గెలిచిన మున్నూరు కాపు కులానికి చెందిన సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్ లకు ఘణ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తెలిపారు.ఆదివారం జిల్లాకేంద్రంలో మున్నూరుకాపు సంఘ భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో మున్నూరు కాపు కులానికి చెందిన వారు అత్యధిక సంఖ్యలో గెలుపొంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారని అన్నారు.స్థానిక ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మంటపంలో ఆదివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలో 67 మంది మున్నూరు కాపు సర్పంచ్ లు 60 మంది ఉప సర్పంచ్ లు, వందలాది మంది వార్డు మెంబర్ లు గెలుపొందారని చెప్పారు.పార్టీలకు అతీతంగా వీరందరికి ఘన సత్కారం చేసి గౌరవించాలని జిల్లా మున్నూరు కాపు సంఘం భావిస్తుందని కావున గెలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సన్మానం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.మున్నూరు కాపుల ఐక్యతే వారి అభ్యున్నతే ప్రథమ కర్తవ్యంగా భావించి తన తండ్రి స్వర్గీయ ధర్మపురి శ్రీనివాస్ కృషి చేశారని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేరుస్తానని చెప్పారు.తాను జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యంగా వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు,సీనియర్ న్యాయవాది ఆకుల రమేష్,బంటు బాలవర్ధి, ప్రధాన కార్యదర్శి దారం సాయిలు,ఆకుల చిన్న రాజేశ్వర్,ఆకుల రాఘవేందర్,బంటు బలరాం,కౌడపు శరత్,గాండ్ల లింగం,సిర్ప నాగన్న,రామర్తి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన







## మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో మహనీయులు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీనివాస్, ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరిని శాలువలతో సకతరించి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన ప్రారంభానికి ముందు మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప విషయమని, ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే దేశానికి, సమాజానికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే , ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వాటిపై ప్రశ్నిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,పై విమర్శలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా భారీ నుంచి అతి భారీ మెజార్టీతో విజయం అందించి ప్రభుత్వ అహంభావాన్ని ప్రజలే దెబ్బతీస్తారని సబితా ఇంద్రారెడ్డి, ధీమా వ్యక్తం చేశారు.సిరిగిరిపురం గ్రామస్తులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అభివృద్ధి విషయంలో నిధులు ఎక్కడి నుంచైనా తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు.ఎన్నికలు ఎప్పుడైనా కేసీఆర్, అధ్యక్షతన, తన నాయకత్వాన్ని బలపరచి పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాణి మహేష్, వార్డు సభ్యులు, మహేశ్వరం మండల అధ్యక్షులు రాజు నాయక్, చంద్రయ్య, అంబయ్య యాదవ్, మహేశ్వరం సర్పంచ్ నవీన్, ఆనందం, సమీర్, భారీగా హాజరైన సిరిగిరి పురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హరినామ సప్తహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జీవించాలి**



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లాబిచ్కుంద మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన సప్తహ కార్యక్రమంలో జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమాధిపతి అంతేశ్వర్ మహారాజ్ ను సన్మానించి, ఆశీర్వాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, సప్త కార్యక్రమం విజయవంతంగా జరగాలని, గ్రామానికి సుఖశాంతులు, సమృద్ధి కలగాలని హనుమాన్ స్వామిని ప్రార్థించారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో దీవించాలని, భక్తి మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గురువులపై గురుతర బాధ్యత ఉంది

**అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, ఆ భవిష్యత్తు నిర్మాణానికి గురువులే పునాది అని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులపై గొప్ప బాధ్యత ఉందని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తన,నైతిక విలువలు, క్రమశిక్షణలను కూడా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని, పిల్లలను మంచి పౌరులుగా తయారు చేయడమే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీమల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ.ఎస్. ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లాల్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేశ్వర్, యాదగిరి, సాయి తేజ, కృష్ణ విజయ సారధి, రత్నాకర్, సురేష్ కుమార్, గోలి ప్రకాష్, శ్రీనివాస్ కిషన్, గణేష్ భూపతి రాజు, అబ్బాయా, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్ లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ అధ్యక్షతన డివిజన్ నాయకులు షాదాబ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది బిజెపి, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఖదీర్, అమీర్, షోయబ్, మజార్ తో పాటు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, పంచారెడ్డి చరణ్, రిజ్వాన్, హుస్సేన్, జాఫర్, ఆషాభి, అన్వర్ తదితరులున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జిలు అల్మాస్ ఖాన్,వినోద్,డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,నగర్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యూత్ కాంగ్రెస్ శ్రేణులు క్రమశిక్షణతో పని చేయాలి అని అదే వారిని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తుంది అని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల అనుగుణంగా పని చేసి రాబోయే పరిషత్ , మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నిర్దేశించిన అభ్యర్థుల విజయం కొరకు కృషి చేయాలని అన్నారు.అనంతరం సర్పంచులుగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్,రాజు గౌడ్,ఆదిత్య,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బోల్ల శ్రీకాంత్ అసెంబ్లీ అధ్యక్షులు,మండల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,సోషల్ మీడియా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరసంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బేతాల కిష్టయ్య



**అక్షర విజేత:** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో కుమ్మర సంఘం మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,ప్రచార కార్యదర్శి కొండల్,సహాయ కార్యదర్శి బేతాల భిక్షపతి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వీరారెడ్డిపల్లి గ్రామ కుమ్మరసంఘం కమిటీ అధ్యక్షుడిగా బేతాల కిష్టయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కిష్టయ్యకు మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య నియామక పత్రం అందచేశారు.గ్రామం కుమ్మర సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుగా బేతాళ భిక్షపతి, గౌరవ సలహాదారులు బేతాళ మల్లేష్(పెద్ద), గ్రామ కుమ్మరసంఘం కమిటీ ఉపాధ్యక్షులుగా బేతాళ గణేష్, బేతాళ కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా బేతాళ కృష్ణ(చిన్న) కోశాధికారిగా బేతాళ రవి, సహాయకార్యదర్శులు బేతాల మల్లేష్(చిన్న),బేతాళ రాములు, యూత్ అధ్యక్షులుగా బేతాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బేతాల ప్రవీణ్,కోశాధికారిగా బేతాల హరిబాబు,కార్యవర్గ సభ్యులుగా బేతాళ కనకయ్య(చిన్న),భానుప్రసాద్, సాయి గణేష్, హేమంత్, అజయ్, నాగరాజు, భరత్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పాఠ్య బోధన కంటే ఆన్లైన్ వివరాల పైనే దృష్టి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి




**అక్షర విజేత దేవరకద్ర : -** ప్రభుత్వం విద్యా వ్యవస్థ పరిణామాలు ఉపాధ్యాయులు విద్యార్థుల పాత్ర బోధన కంటే ఆన్లైన్ విషయాల వివరాలపై ప్రభుత్వం అడగడంపై విద్యార్థులకు న్యాయం జరగడం లేదని రాష్ట్ర టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు. జనగాం జిల్లాలో జరిగిన రాష్ట్ర విద్యా సదస్సుకు హాజరైన దేవరకద్ర మండల టి ఎస్ యు టి ఎఫ్ నాయకులు కె శంకర్. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థ పరిణామాలు ఉపాధ్యాయుల పాత్ర పై , ఉపాధ్యాయులు విద్యార్థుల పాఠ్య బోధన కంటే ఆన్లైన్ విషయాల వివరాలు ఎక్కువగా కొనసాగించడం వలన విద్యార్థులకు అనుకున్న న్యాయం జరగడంలేదన్నారు. ప్రభుత్వం విద్య పై ప్రత్యేక దృష్టి వహించి ఆన్లైన్ కు సంబంధించిన విషయాలు ఉపాధ్యాయులపై ప్రభావం పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఉపాధ్యాయులు కేవలం పాఠ్య బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వానికి దేవరకద్ర మండల అధ్యక్షులు కె శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె శంకర్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు డి. అజయ్, వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షులు జగదీష్, పవన్ కుమార్, సతీష్ , ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షర విజేత దేవరకద్ర : -** దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామానికి చెందిన ఎర్ర బాలకృష్ణ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలపడంతో ఎమ్మెల్యే, జి మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు మృతుని కుటుంబాని పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ తరపున ఆర్థిక సాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ,అండగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచ్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, బంగారు,కోట్ల ఉమాతిరుపతి రెడ్డి, దేవరకద్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కురుమూర్తి స్వామి దేవస్థాన చైర్మన్ సాలె భగవంతు, గుంజ శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి, గొల్ల సత్యం, శ్రీనివాసులు, బాలన్న, మండ్ల రాజు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# మెలగాసి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెలగాసి.సత్యనారాయణ శనివారం ఉదయం గుండె పోటుతో మరణించిన వార్త పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం గ్రామం చేరుకుని మెలగసి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మీ కుటుంబానికి నేను మా పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్ , మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ అంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, శమీర్, లచ్య నాయక్ , పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షుడు డి కృష్ణ యాదవ్ , వార్డు సభ్యులు వీరబాబు, శ్రీశైలం, మహేష్ బాబు, మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పంజాల ఐలయ్యకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం



**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం చెందిన రచయిత పంజాల ఐలయ్యకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదివారం సాయంత్రంవిజయవాడ హనుమంతరాయ గ్రంథాలయం లో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అడిషనల్ ఎస్పీ గోసాల చారిటబుల్ ట్రస్ట్ డా. జి మురళీకృష్ణ విశ్రాంతి సీనియర్ అధికారి డా. జి కొండలరావు డాక్టర్ జి జగదీశ్వర్ రావు న్యాయవాది హైదరాబాద్ డా.జి జగదీశ్వర్ రావు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డేవిడ్ రావు రిటైర్డ్ పోలీస్ అధికారి వి డి ఎం ప్రసాద్, గారి చేతుల మీదుగా పంజాల ఐలయ్యకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం జాతీయ పురస్కారం అందజేశారు . ఖమ్మం రచయితలు కళాకారులు ఉద్యోగులు పలువురు ఐలయ్యకు అవార్డు అందజేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

# పారదర్శకంగా అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

### పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పారదర్శకంగా అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. నగర శివారులోని అమృతగార్డెన్ లో పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ లుగా గెలిచిన బీజేపీ మద్దతుదారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ అరవింద్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో 96 మంది సర్పంచ్ లు గెలువడం అద్భుతమన్నారు. గ్రామాలకు సర్పంచ్ లే ముఖ్యమంత్రులని, వారికి సర్వాధికారులు ఉన్నాయని ఎంపీ పేర్కొన్నారు. పారదర్శకంగా అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. 12 వేల గ్రామ పంచాయతీలుండగా వచ్చేసారి 98 శాతం పంచాయతీల్లో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ దంకా మోగించటం ఖాయమన్నారు. 2023 వరకు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో డిపాజిట్ లు దక్కలేదన్నారు. యువతను అభివృద్ధి కార్యక్రమాల్లో కలుపుకుంటూ వెళ్లి గ్రామాభి వృద్ధి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తి చేసుకుందని, ఇప్పటి వరకు పంచాయితీ ఎన్నికలు నిర్వహించకపోవడంతోనే గ్రామాలకు నిధులు రాలేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి నిధులు తెస్తానని చెబుతున్నారని, ఢిల్లీకి వెళ్లే అవసరం లేదని కేంద్రం నేరుగా పంచాయితీలకు నిధులు ఇస్తుందని తెలిపారు. ఢిల్లీకి వెళ్లి సంచులు మోసుకొచ్చిన అనే బిల్డప్ అవసరం లేదని 15వ సంఘం ఆర్థిక సంఘం నిధులు కేంద్రమే ఇస్తుంది రాష్ట్రానికి సంబంధం లేదన్నారు. రేవంత్ రెడ్డికి పౌరుషం ఉంటే నిజంగా పాలమూరు బిడ్డవైతే అవినీతికి పాల్పడ్డ కల్వకుంట్ల కుటుంబ సభ్యులను జైల్లో పెట్టాలని తెలంగాణ సమాజానికి కెసిఆర్ నమ్మక ద్రోహి అని, కెసిఆర్ వయసును పదే పదే ప్రస్తావిస్తున్న కేటీఆర్ వాక్యాల మర్మం ఏంటి అని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ప్యాకేజీలు మాట్లాడుకుని అమ్ముడుపోయాడన్నారు. బీజేపీ పార్టీ సమయం బాగాలేక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కెసిఆర్ మాటల్లో వైరాగ్యం తప్పా ఏమీ లేదని, ఉద్యమ నేతగా కెసిఆర్ కు నేనుకూడా అభిమానినే అని, ఇరిగేషన్ పై ఆయనకున్న అవగాహనను 50 వేల కోట్లు దోచుకునేందుకు ఉపయోగించారని ఆరోపించారు. గ్రామ పంచాయితీ నిధుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లాల్సిన పనిలేదని అన్నారు. విద్య, వైద్యం, గ్రామ పరిపాలన వ్యవస్థను కేసీఆర్ కుటుంబం నాశనం చేసిందన్నారు.

# తాండూర్ నుండి జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికైన సాయి సుధీష్ణ శెట్టికి అభినందించిన

### ఆర్బీఓఎల్ ఎండి, బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు** జాతీయస్థాయి అండర్19 క్రికెట్ జట్టుకు ఎంపికైన సాయి సుధీష్ణ శెట్టి తాండూర్ కాంగ్రెస్ నాయకులు ఆర్బీఓఎల్ ఎండి, బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు అభినందించారు.తాండూరు పట్టణానికి చెందిన సాయి సుదీష్ణ వచ్చేనెల 1వ తేది నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్ 19 జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం తాండూరు ప్రజలకు గర్వకారణమని ఈ సందర్భంగా ఆదివారం ఆర్బీఓఎల్ ఎండి, బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు సాయి సుధీష్ణ శెట్టికి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మహిళ కూడా అన్ని రంగాల ముందు ఉండాలని కఠిన సాధన క్రమశిక్షణతో విజయాలు మరెన్నో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి తాండూరు పేరును దేశవ్యాప్తంగా చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిరెడ్డి,కోచ్ జగన్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఐద్వా ఆధ్వర్యంలో నిరసన




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా నాగారంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అత్యాచారం కేసులో నిందితుడు కుల్దీప్ సింగ్ కి జీవిత ఖైదీ శిక్షను కొనసాగించాలని కుల్దీప్ సింగ్ ఫోటో దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్జం సుజాత మాట్లాడుతూ కుల్దీప్ సింగ్ కి వేసినటువంటి జీవిత ఖైదీ సెక్షన్ ను రద్దు చేస్తూ హైకోర్టు బెయిల్ ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమంది అమ్మాయిలపై హత్యలు, అత్యాచారాలు దాడులు పెరిగిపోతున్నాయి తప్ప ఎక్కడ తగ్గట్లేదన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సినటువంటి న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా రాజకీయాలకు తలవంచి బెయిల్ ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి మానవ హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని ఒకపక్క మేధావులు ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ మరోపక్క సుప్రీంకోర్టు ఇలాంటి తీర్పు ఇవ్వడం బాధాకరమన్నారు. చట్టాలను కొంతమందికి చుట్టాలుగా మార్చి ఇలాంటి వాళ్లను వదిలేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి మానవ మృగాలకు నిర్భయ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా మహిళలందరూ పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు రేఖ, జ్యోతి, సోనీ, యశోద, రజియా, సంగీత, పంచ పూల అనిత, శ్రీదేవి, మంగళబాయి, ఫిరంగి భాయి, సారిక తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర..





**అక్షరవిజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామంలో ఆదివారం రోజున గ్రామం లోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దీక్షాదారులు పెద్దఎత్తున వీధుల్లో జెండాలతో భారీ హనుమాన్ విగ్రహాన్ని రామనామ స్మరణతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా సుకెళ్లారు. మహిళామణులు మంగళహారతులతో స్వాగతం పలికారు.

# సాయి లైఫ్ ఐపీవో అదుర్స్




సాయి లైఫ్ సైన్సెస్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే 10 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. 3,88,29,848 షేర్లకుగాను 39,85,59, 690 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. వీటిలో క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోసం జారీ చేసిన షేర్లకు 31 రెట్లు అధికంగా బిడ్డింగ్‌లు రాగా, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల 4.92 రెట్లు, రిటైల్ ఇండివిజల్ ఇన్వెస్టర్లు 1.37 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. షేరు ధరల శ్రేణి రూ.522-549గా నిర్ణయించింది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లు, ఇతర షేరు హోల్డర్లకు చెందిన 3.82 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా రూ.2,092 కోట్లు నిధులను సమీకరించనున్న సంస్థ..తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయడంతో మరో రూ.950 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

# మొబిక్విక్ ఐపీఓకు అనూహ్య స్పందన 119 రెట్లు బిడ్లు దాఖలు




ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ మొబిక్విక్ ఐపీఓ 119.38 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. మూడు రోజుల పాటు జరిగిన సబ్‌స్క్రిప్షన్‌లో ఇన్వెస్టర్లు భారీగా పాల్గొన్నారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఐపీఓ ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని మొబిక్విక్ లక్ష్యంగా పెట్టుకుంది. 1,18,71,696 షేర్లకు గాను 1,41.72,65,686 బిడ్లు దాఖలయ్యాయని ఎన్ఎస్ఈ గణాంకాలు చెబుతున్నాయి. రిటైల్ ఇన్‌డివిడ్యుయల్ ఇన్వెస్టర్లు (ఆర్ఐఐ) 134.67 రెట్లు సబ్ స్క్రిప్షన్లు దాఖలు చేస్తే, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి 119.50 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి. నాన్ %-% ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 10.8.95 రెట్లు సబ్ స్క్రిప్షన్లు సమర్పించారు. అంతకు ముందు మంగళవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మొబిక్విక్ సంస్థకు రూ.257 కోట్ల నిధులు లభించాయి. మొబిక్విక్ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.265-272గా ఖరారు చేసింది. తాజాగా ఈక్విటీ షేర్లు జారీ చేయడం ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొబిక్విక్ ఐపీఓకు వెళ్లడం రెండోసారి. గతంలో 2021 జూలైలో ఐపీఓకు వెళ్లాలని నిర్ణయించుకున్నా, అననుకూల మార్కెట్ పరిస్థితుల వల్ల వెనక్కు తగ్గింది. 2021 జూలైలో రూ.1,900 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓ ప్రతిపాదనలు సమర్పించినా, గత జనవరిలో సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ ముసాయిదా ప్రకారం రూ.700 కోట్ల నుంచి రూ.572 కోట్లకు కుదించింది. బిపిన్ ప్రీత్ సింగ్, ఉపాసన టకూలు మొబిక్విక్ యాప్ స్థాపించారు. డిజిటల్ క్రెడిట్‌లో ఫైనాన్సియల్ ప్రొడక్ట్స్, ఇన్వెస్ట్ మెంట్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో మొబిక్విక్ సేవలందిస్తోంది. మొబిక్విక్ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ వ్యవహరించాయి. త్వరలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మొబిక్విక్ షేర్లు లిస్ట్ అవుతాయి.

### ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే

# లక్ష్యం మంత్రి శ్రీధర్‌బాబు



రానున్న పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఏఐ, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలు ఈ అసాధారణ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులుగా మారనున్నాయని విశ్లేషించారు. ఏఐలో దిగ్గజ కంపెనీ ఫెనామ్ శుక్రవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్‌లో నిపుణులైన మానవ వనరులను అందిస్తామని మంత్రి వెల్లడించారు.

## దిగొచ్చిన బంగారం తులంపై రూ.1,400 తగ్గిన ధర



బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర మళ్లీ 80 వేల దిగువకు పడిపోయింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో శుక్రవారం ఒకేరోజు తులం పుత్తడి రూ.1,400 తగ్గి రూ.79,500కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ఇది రూ.80,900గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లోనూ 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.600 తగ్గి రూ.78,870కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.550 తగ్గి రూ.72,300కి దిగొచ్చింది.

**భారీగా తగ్గిన వెండి...**

వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ.4,200 తగ్గి రూ.92, 800గా నమోదైంది. హైదరాబాద్‌లోనూ రూ. 3,000 తగ్గి రూ.1,01,000గా నమోదైంది.

## సాయి లైఫ్ ఐపీవో అదుర్స్




సాయి లైఫ్ సైన్సెస్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే 10 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. 3,88,29,848 షేర్లకుగాను 39,85,59, 690 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. వీటిలో క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోసం జారీ చేసిన షేర్లకు 31 రెట్లు అధికంగా బిడ్డింగ్‌లు రాగా, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల 4.92 రెట్లు, రిటైల్ ఇండివిజల్ ఇన్వెస్టర్లు 1.37 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. షేరు ధరల శ్రేణి రూ.522-549గా నిర్ణయించింది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లు, ఇతర షేరు హోల్డర్లకు చెందిన 3.82 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా రూ.2,092 కోట్లు నిధులను సమీకరించనున్న సంస్థ..తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయడంతో మరో రూ.950 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## మొబిక్విక్ ఐపీఓకు అనూహ్య స్పందన 119 రెట్లు బిడ్లు దాఖలు




ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ మొబిక్విక్ ఐపీఓ 119.38 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. మూడు రోజుల పాటు జరిగిన సబ్‌స్క్రిప్షన్‌లో ఇన్వెస్టర్లు భారీగా పాల్గొన్నారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఐపీఓ ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని మొబిక్విక్ లక్ష్యంగా పెట్టుకుంది. 1,18,71,696 షేర్లకు గాను 1,41.72,65,686 బిడ్లు దాఖలయ్యాయని ఎన్ఎస్ఈ గణాంకాలు చెబుతున్నాయి. రిటైల్ ఇన్‌డివిడ్యుయల్ ఇన్వెస్టర్లు (ఆర్ఐఐ) 134.67 రెట్లు సబ్ స్క్రిప్షన్లు దాఖలు చేస్తే, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి 119.50 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి. నాన్ %-% ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 10.8.95 రెట్లు సబ్ స్క్రిప్షన్లు సమర్పించారు. అంతకు ముందు మంగళవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మొబిక్విక్ సంస్థకు రూ.257 కోట్ల నిధులు లభించాయి. మొబిక్విక్ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.265-272గా ఖరారు చేసింది. తాజాగా ఈక్విటీ షేర్లు జారీ చేయడం ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొబిక్విక్ ఐపీఓకు వెళ్లడం రెండోసారి. గతంలో 2021 జూలైలో ఐపీఓకు వెళ్లాలని నిర్ణయించుకున్నా, అననుకూల మార్కెట్ పరిస్థితుల వల్ల వెనక్కు తగ్గింది. 2021 జూలైలో రూ.1,900 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓ ప్రతిపాదనలు సమర్పించినా, గత జనవరిలో సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ ముసాయిదా ప్రకారం రూ.700 కోట్ల నుంచి రూ.572 కోట్లకు కుదించింది. బిపిన్ ప్రీత్ సింగ్, ఉపాసన టకూలు మొబిక్విక్ యాప్ స్థాపించారు. డిజిటల్ క్రెడిట్‌లో ఫైనాన్సియల్ ప్రొడక్ట్స్, ఇన్వెస్ట్ మెంట్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో మొబిక్విక్ సేవలందిస్తోంది. మొబిక్విక్ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ వ్యవహరించాయి. త్వరలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మొబిక్విక్ షేర్లు లిస్ట్ అవుతాయి.

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు



రానున్న పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఏఐ, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలు ఈ అసాధారణ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులుగా మారనున్నాయని విశ్లేషించారు. ఏఐలో దిగ్గజ కంపెనీ ఫెనామ్ శుక్రవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్‌లో నిపుణులైన మానవ వనరులను అందిస్తామని మంత్రి వెల్లడించారు.

# -1,207 నుంచి ం924 వరకు

**తీవ్ర ఒడిదొడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు**
**లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సూచీలు**
**చివరకు సెన్సెక్స్ 843, నిఫ్టీ 220 పాయింట్లు వృద్ధి**



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. ఉదయం భారీగా నష్టాలు ఎదురవగా, ఆఖర్లో తేరుకుని లాభపడ్డాయి. అమ్మకాల ఒత్తిడితో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఉదయం ఏకంగా 1,207.14 పాయింట్లు పడిపోయింది. అయితే ఆ తర్వాత మదుపరుల నుంచి లభించిన కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నది. ఈ క్రమంలోనే 843.16 పాయింట్లు లేదా 1.04 శాతం పుంజుకొని 82,133.12 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 923.96 పాయింట్లు లేదా 1.13 శాతం ఎగబాకడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా ఇంట్రా-డేలో 367.90 పాయింట్లు దిగజారింది. కానీ ఆఖర్లలో 219.60 పాయింట్లు లేదా 0.89 శాతం పెరిగి 24,768.30 వద్ద నిలిచింది.

**ఇదీ సంగతి..**

ఉదయం ఆరంభం నుంచే మెటల్, సర్వీసెస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్ రంగాల షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్‌ల్లో పెద్ద ఎత్తున సెల్లింగ్ ప్రెషర్ నమోదైంది. దీంతో సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అక్టోబర్‌లో పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) వృద్ధిరేటు 3.5 శాతానికి మందగించడం ఇన్వెస్టర్లను ఒకింత ఆందోళనకు గురిచేసింది. అయితే ద్రవ్యోల్బణం గతంతో పోల్చితే శాంతించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ముఖ్యంగా రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించడానికున్న అవకాశాలను ఇది సజీవం చేసింది. అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 6.21 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకట్టుకున్నాయి. టెలికం, టెక్నాలజీ, బ్యాంకింగ్, ఐటీ షేర్లూ లాభపడ్డాయి.

**అంతర్జాతీయంగా..**

ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. దక్షిణ కొరియా మార్కెట్ మాత్రం లాభపడింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 0.54 శాతం ఎగిసి 73.77 డాలర్లు పలికింది. ఇక భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. గురువారం మరో రూ.3,560.01 కోట్ల పెట్టుబడుల్ని ఉపసంహరించుకున్నారు.

## మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా స్పెషల్ క్రెడిట్ కార్డు తియారాతో ఆకర్షణీయ ఆఫర్లు ఇవీ డిటెయిల్స్




బ్యాంకు ఆఫ్ బరోడా అనుబంధ బీవోబీ కార్డు లిమిటెడ్.. మహిళల కోసం ప్రత్యేకంగా తియారా క్రెడిట్ కార్డు ఆవిష్కరించింది. ఈ క్రెడిట్ కార్డుతో ట్రావెల్, డైనింగ్, లైఫ్ స్టైల్ క్యాటగిరీల్లో పలు బెనిఫిట్లతోపాటు రివార్డు పాయింట్లు లభిస్తాయి. రూపే నెట్‌వర్క్‌పై పని చేస్తుందీ క్రెడిట్ కార్డు. తియారా క్రెడిట్ కార్డు దారులకు మైంత్రా, నైకా, ఫ్లిప్ కార్ట్, లాక్మే సలోన్, అర్బన్ కంపెనీల ఓచర్లు ఉచితంగా లభిస్తాయి. వీటితోపాటు అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్ స్టార్, గానా ప్లస్ సభ్యత్వం కూడా లభిస్తుంది. సినిమా టికెట్ల బుకింగ్ మీద డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఓచర్లు, మెంబర్ షిప్‌లు కలిపి రూ.31 వేల విలువపై బెనిఫిట్లు అందిస్తున్నట్లు బీఓబీ కార్డు లిమిటెడ్ వెల్లడించింది. జీఎస్టీతోపాటు రూ.2,499 చెల్లిస్తే ఈ కార్డు పొందొచ్చు. వార్షిక ఫీజు కూడా ఇంతే మొత్తం చెల్లించాల్సి ఉంటది. కార్డు తీసుకున్న 60 రోజుల్లో రూ.25 వేల విలువైన లావాదేవీలు జరిపితే జాయినింగ్ ఫీజు తిరిగి చెల్లిస్తారు. అలాగే ఏటా రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక ఫీజు కూడా రద్దు అవుతుంది.

**తియారా క్రెడిట్ కార్డుపై ఇవీ బెనిఫిట్లు..**

ట్రావెల్, డైనింగ్, ఇంటర్నేషనల్ కొనుగోళ్లపై ప్రతి రూ.100లకు 15 రివార్డు పాయింట్లు, ఇతర లావాదేవీలపై ప్రతి రూ.100లకు మూడు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ప్రతి బిల్లింగ్ సైకిల్ లో రూ.500 వరకూ జరిపే యూపీఐ లావాదేవీలకే రివార్డు పాయింట్లు కేటాయిస్తారు. ప్రతి మూడు నెలల గడువులో రూ.500 విలువ గల నైకా, మైంత్రా, ఫ్లిప్‌కార్ట్ ఓచర్లు, రూ.1500 విలువ గల లాక్మే సలోన్ ఓచర్ ఉచితంగా లభిస్తుంది. ఉచితంగా అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, గానా ప్లస్ వంటి ఓటీటీ వేదికల వార్షిక సబ్ స్క్రిప్షన్ లభిస్తుంది. మూడు నెలలకోసారి బుక్ మై షోలో సినిమా టికెట్ బుకింగ్ పై రూ.250 డిస్కౌంట్ అందిస్తుంది. ఏడాదిలో మూడు నెలలు స్విగ్గీ వన్ మెంబర్ షిప్ ఇస్తారు. మూడు నెలలకో రూ.250 విలువ గల బిగ్ బాస్కెట్ ఓచర్ లభిస్తుంది. వీటితోపాటు హెల్త్ ప్యాకేజీ, రూ.10 లక్షల వరకూ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, దేశీయ విమాన ప్రయాణాలకు అన్ లిమిటెడ్ లాంజ్ ఫెసిలిటీ, ఫ్యుయల్ సర్ చార్జి రద్దు వంటి సదుపాయాలు కల్పించారు.

## మూడు చక్రాల బుల్లికారు ఒక్కసారి రీచార్జి చేస్తే 200 కిలోమీటర్లు పరుగులే



మన దేశంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా వీరందరూ మోటారు సైకిళ్లనే వినియోగిస్తారు. కారు కొనుగోలు చేసే స్థాయికి వీరికి ఉండదు. ఈ నేపథ్యంలో బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరుగుతోంది. ఈ విభాగంలో అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు విడుదల అవుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ కార్ల ధరలు కొంచె అధికంగా ఉండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ముంబైకి చెందిన స్ట్రోమ్ మోటార్స్ అనే స్టార్టప్ కంపెనీ అత్యంత తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ కారు కొలతల విషయానికి వస్తే పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్‌లోకి విడుదల కాలేదు. దీనికి తుదిమెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్‌లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు.


## భారత్‌లో ప్రవహిస్తున్న బంగారం నది జల్లెడ పట్టినకొద్దీ స్వర్ణం! ఇప్పటికీ వీడని మిస్టరీ

భారత దేశం నదులకు పుట్టినిల్లు. నదిని మన దేశంలో నదీమ తల్లిగా పూజిస్తారు. దేశవ్యాప్తంగా నదులు, వాటి ఉపనదులతో కలిపి 400కు పైగా ప్రవహిస్తున్నాయి. ఒక్కో నదికి ఒక్కో ప్రత్యేకతతో పాటు ఓ చరిత్ర కూడా ఉంది. అటువంటి ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని మీకు తెలుసా..? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారు. ఆ కథేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోల్డెన్ రివర్.. స్వర్ణరేఖ నది.. జార?ండ్ రాజధాని రాంచీకి సమీపంలో పుట్టి.. జార?ండ్‌లో ప్రవహిస్తుంది. ఈ నది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ముఖ్యమైన ఆదాయ వనరు. ఇక్కడి ప్రజలు ప్రతిరోజూ నది ఒడ్డుకు వెళ్లి నీటిని ఫిల్టర్ చేసి బంగారం సేకరించుకుంటారు. స్వర్ణ రేఖ నది మూలం జార?ండ్ రాజధాని రాంచీ నుండి 16 కి.మీ. దూరంగా ఉంది. ఈ నది జార?ండ్‌లో పుట్టి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నదికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే,



జార?ండ్ నుండి ప్రవహించిన ఈ నది మరే ఇతర నదిలో కలవకుండా నేరుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది మొత్తం పొడవు 474 కిలోమిటర్ల దూరం ప్రయాణించి ఒరిస్సా దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. వందేళ్ల తర్వాత కూడా ఈ నదిలో బంగారం ఎందుకు ప్రవహిస్తుందో శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఈ నదిలోని బంగారం ఎక్కడి నుండి వస్తుందనేది మిస్టరీగానే మిగిలిందని చెబుతున్నారు. ఈ నది రాళ్లల్లోంచి ప్రవహిస్తుందని, అందుకే బంగారు రేణువులు అందులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి ధృవీకరణ లేదు.

## టాటా కార్లు కొనడానికి నెల మాత్రమే సమయం వచ్చే నెల నుంచి భారీగా ధరల బాదుడు



టాటా మోటార్స్ ఇటీవల తన కంపెనీ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు జనవరి 2025 నుంచి అమల్లోకి వస్తాయి. టాటా కంపెనీకు సంబంధించిన ఎస్‌యూవీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర మోడళ్లకు వర్తిస్తుంది. వేరియంట్, మోడల్ ఆధారంగా 3 శాతం వరకు పెరుగుతుంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, ద్రవ్యోల్బణం కారణంగా ధరలను పెంపును ప్రకటిస్తున్నట్లు టాటా కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. టాటా నిర్ణయంతో త్వరలోనే మారుతి సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా మరిన్ని వంటి కంపెనీలు త్వరలోనే ధరలు పెంచే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. టాటా కంపెనీకు సంబంధించి నెక్సాన్ ఈవీ, పంచ్ ఈవీ, కర్వ్ ఈవీ, టియాగో ఈవీ వంటి ప్రముఖ మోడల్స్ ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈవీ ప్రియులు వీలైనంత త్వరగా కార్లను కొనుగోలు చేసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ వల్ల పెరిగిన ఉత్పత్తి వ్యయం కారణంగా టాటా ఈవీ కార్ల ధరల పెంపును నిర్ణయం తీసుకుందని వివరిస్తున్నారు. టాటా మోటార్స్ నవంబర్ 2024లో కార్ల డెలివరీలో స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. నవంబర్ 2024లో ఈ కంపెనీ 74,753 యూనిట్లను డెలివరీ చేసింది. గతేడాది నవంబర్‌లో 74,172 యూనిట్లను విక్రయించింది. నవంబర్ 2023లో 46,143 యూనిట్ల నుంచి ఈవీలతో సహా ప్యాసింజర్ వాహన విక్రయాలు 2% పెరుగుదలను నమోదు చేశాయి. అంటే దాదాపు మొత్తం 47,117 యూనిట్లు పెరిగాయి. నవంబర్ 2024లో 47,063 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరం అయితే 46,068 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇతర తయారీదారులు కూడా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పెరుగుతున్న వ్యయాల కారణంగా టాటా మోటార్స్ ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. మారుతి సుజుకి కంపెనీ కూడా ఇటీవల 4 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. హ్యుందాయ్ ధరలను రూ. 25,000 వరకు పెంచాలని యోచిస్తోంది.

## 2026లో ఇన్వెస్టర్లకు పండగే.. ఈ 4 రంగాల్లో పెట్టుబడి పెడితే మీ అదృష్టం మారడం ఖాయం..



2026వ సంవత్సరం ఇన్వెస్టర్లకు ఒక అద్భుతమైన అవకాశంగా మారబోతోంది. గ్లోబల్ వడ్డీ రేట్ల తగ్గింపు, కార్పొరేట్ లాభాల పెరుగుదల దీనికి కారణం. భారత ఆర్థిక వ్యవస్థ సత్తా, మారుతున్న సాంకేతికత నేపథ్యంలో ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోను లాభాల బాట పట్టించబోయే కీలక రంగాలు ఏవి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..భారత స్టాక్ మార్కెట్ సరికొత్త శిఖరాలను అధిరోహించేందుకు సిద్ధమవుతోంది. 2025లో ఎదురైన సవాళ్లను అధిగమించి 2026 నాటికి నిఫ్టీ-50 ఇండెక్స్ 28,000 మార్కును చేరుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు జోస్యం చెబుతున్నారు. గ్లోబల్ మార్కెట్లలో వడ్డీ రేట్ల తగ్గింపు, భారత కార్పొరేట్ రంగంలో పెరుగుతున్న లాభాలు ఇందుకు ప్రధాన కారణం కానున్నాయి. అయితే పాత పద్ధతుల్లో కాకుండా.. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా పెట్టుబడులు పెట్టే వారికే జాక్‌పాట్ తగిలే అవకాశం ఉంది. రాబోయే రెండేళ్లలో మార్కెట్‌ను శాసించబోయే ఆ కీలక రంగాలు ఇవే..భారత్ ఇప్పుడు అంతర్జాతీయ కంపెనీలకు కేవలం బ్యాక్ ఆఫీస్ కాదు.. వ్యూహాత్మక నిర్ణయ కేంద్రం. గ్లోబల్ కంపెనీలు తమ రీసెర్చ్ సెంటర్లను భారత్‌లో ఏర్పాటు చేస్తుండటంతో అత్యాధునిక సౌకర్యాలున్న ఆఫీస్ వర్క్‌స్పేస్‌లకు డిమాండ్ పెరిగింది. కమర్షియల్ రియల్ ఎస్టేట్, కో-వర్కింగ్ స్పేస్ సర్వీసులు అందించే కంపెనీలు దీర్ఘకాలికంగా లాభాలను అందించవచ్చు.భారత్ ఇప్పుడు కేవలం ఐటీ సేవల దేశం మాత్రమే కాదు ఏఐ హబ్‌గా మారుతోంది. గూగుల్, మెటా వంటి దిగ్గజాలు సుమారు 90 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులతో భారత ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాయి. 2026 ఫిబ్రవరిలో జరగబోయే ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఈ రంగానికి టర్నింగ్ పాయింట్ కానుంది.స్వదేశీ అవసరాల కోసం రూపొందిస్తున్న స్మాల్ లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధి చేసే కంపెనీలపై కన్నేయడం లాభదాయకం.ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు పెరుగుతున్నప్పటికీ, ఛార్జింగ్ స్టేషన్ల కొరత ప్రధాన సమస్యగా ఉంది. దాదాపు 45 శాతం మంది ఈవీ యజమానులు పబ్లిక్ ఛార్జింగ్ పాయింట్ల కోసమే వెతుకుతున్నారు. కేంద్రం అందిస్తున్న భారీ సబ్సిడీలతో ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ నిర్మించే కంపెనీల షేర్లకు 2026లో విపరీతమైన గిరాకీ ఉండవచ్చు.

**లగ్జరీ వస్తువులు**

భారతీయుల తలసరి ఆదాయం పెరుగుతుండటంతో వినియోగదారుల ధోరణి మారుతోంది. సాధారణ వస్తువుల కంటే ప్రీమియం ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది.హై-ఎండ్ రియల్ ఎస్టేట్, లగ్జరీ కార్లు, ఖరీదైన వాచీలు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ రంగంలోని కంపెనీల ఆదాయాలు 2026లో రెండంకెల వృద్ధిని నమోదు చేసే అవకాశం ఉంది.

**ఇన్వెస్టర్లకు సూచన**

2026వ సంవత్సరం భారత మార్కెట్‌కు ఒక మైలురాయిగా నిలవనుంది. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, ప్రీమియం మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో పటిష్టమైన ఫండమెంటల్స్ ఉన్న కంపెనీలను ఎంచుకోవడం ద్వారా మదుపరులు సంపదను సృష్టించుకోవచ్చు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. పెట్టుబడి పెట్టే ముందు మీ ఆర్థిక సలహాదారుని సంప్రదించడం ఉత్తమం.)

## కేవలం రోజుకు 333 డిపాజిట్‌తో చేతికి రూ.17 లక్షలు.. పోస్టాఫీసులో బెస్ట్ స్కీమ్!

కేవలం రోజుకు 333 డిపాజిట్‌తో చేతికి రూ.17 లక్షలు.. పోస్టాఫీసులో బెస్ట్ స్కీమ్!



Post OfficeScheme: పోస్ట్ ఆఫీసులలో చాలా రకాల పథకాలు ఉన్నాయి. ఇందులో పెట్టుబడి పెట్టినట్లయితే మెచ్యూరిటీ సమయానికి మంచి రాబడి అందుకోవచ్చు. అంతేకాదు ప్రభుత్వం ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చే పథకాలు ఉన్నాయి. ఈ పథకంలో మీరు పెట్టుబడి పెడితే..ఈ రోజుల్లో డబ్బులు సంపాదిం చాలనుకుంటే రకరకాల ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ఉన్నాయి. ఇక ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చే ప్లాన్స్ పోస్టాఫీసులలో చాలా ఉన్నాయి. ఎందులో పెట్టిన పెట్టుబడికి ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చే పథకాలలో ఎలాంటి భయం లేకుండా పెట్టుబడి పెట్టవచ్చు. ఎటువంటి రిస్క్ తీసుకోకుండానే మీకు భారీ రాబడిని ఇచ్చే అనేక పోస్టాఫీస్ పథకాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పథకాలలో మీరు రూ. 100 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. అటువంటి ఒక ప్రత్యేకమైన పథకంలో రూ. 333 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు రూ. 17 లక్షల వరకు సంపాదించవచ్చు. పోస్టాఫీసు ఈ పథకంలో మీ డబ్బును కోల్పోతామనే భయం ఉండదు. దీనితో పాటు మీరు వాగ్దానం చేసిన రాబడిని కూడా పొందుతారు. అంటే మీరు ఏ విధంగానూ మోసపోరు. అందుకే ఈ పథకంలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.పోస్టాఫీసు ఈ పథకాన్ని రికరింగ్ డిపాజిట్ అంటారు. మీరు ఈ పథకంలో ప్రతిరోజూ రూ. 333 పెట్టుబడి పెడితే మీరు రూ. 17 లక్షల నిధిని సేకరించవచ్చు. ఈ పథకం మెచ్యూరిటీ 5 సంవత్సరాలు. ఈ పథకంలో జమ చేసిన మొత్తంపై మీకు 6.7 శాతం వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా మీరు పోస్టాఫీసు పథకంలో పెట్టుబడి పెట్టినట్లయితే మంచి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు.మీరు రోజుకు రూ.333 పెట్టుబడి పెడితే మీకు నెలకు దాదాపు రూ.10,000 జమ అవుతుంది. ఆ తర్వాత మీరు 10 సంవత్సరాలు అదే పెట్టుబడిని కొనసాగిస్తే మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం రూ.12 లక్షలు అవుతుంది. మెచ్యూరిటీ తర్వాత మీకు వడ్డీతో సహా మొత్తం రూ.17.08 లక్షలు లభిస్తాయి. (గమనిక- ఇందులో అందించిన సమాచారం అవగాహన కోసం మాత్రమే. దేనిలోనైనా పెట్టుబడి పెట్టాలని భావిస్తే నిపుణులను సంప్రదించడం ముఖ్యం

## 9 నెలల్లో రూ.45 కోట్ల రీఫండ్లు అందించిన NCH ఈ-కామర్స్ సంస్థల నుంచి కస్టమర్లకు ఎన్ని కోట్లు వచ్చాయంటే?




నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (చీజు) వస్తువులు, సేవల్లో లోపాలపై లేదా అసంతృప్తిపై వినియోగదారులకు అండగా నిలుస్తుంది. ఇటీవల, 2025 ఏప్రిల్-డిసెంబర్ మధ్య, చీజు 45 కోట్లకు పైగా రీఫండ్‌లను సులభతరం చేసింది. ముఖ్యంగా ఈ-కామర్స్, ట్రావెల్ రంగాల నుండి 67,265 ఫిర్యాదులను పరిష్కరించింది.

9 నెలల్లో రూ.45 కోట్ల రీఫండ్లు అందించిన ఈ-కామర్స్ సంస్థల నుంచి కస్టమర్లకు ఎన్ని కోట్లు వచ్చాయంటే?

వస్తుసేవలను పొందిన తర్వాత వాటితో సంతృప్తి చెందకపోయినా.. లేదా వస్తువుల్లో ఏదైనా లోపం ఉంటే కూడా మనం కట్టిన డబ్బును తిరిగి పొందవచ్చు. కానీ కొన్ని కంపెనీలు, ఈ కామర్స్ సంస్థలు రీఫండ్‌లు ఇవ్వడంలో ఇబ్బంది పెడతాయి. అలాంటి టైమ్‌లో వినియోగదారులకు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ అండగా ఉంటుంది. ఈ ఏడాది 2025 ఏప్రిల్ 25 నుండి డిసెంబర్ 26 వరకు ఎనిమిది నెలల కాలంలో కూడా ఎన్‌హెచ్‌సీ పలు ఫిర్యాదులను పరిష్కరించింది. ఏకంగా రూ.45 కోట్ల విలువైన రీఫండ్‌లను సులభతరం చేసిందని, 31 రంగాలలో రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించిన 67,265 వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించిందని శనివారం ప్రకటించారు.ఈ-కామర్స్ రంగం అత్యధిక సంఖ్యలో ఫిర్యాదులు, రీఫండ్‌లను నమోదు చేసింది, 39,965 ఫిర్యాదుల ఫలితంగా రూ.32 కోట్ల రీఫండ్‌లు వచ్చాయి. దీని తర్వాత ట్రావెల్ అండ్ టూరిజం రంగం రూ.3.5 కోట్ల విలువైన 4,050 ఫిర్యాదులు, వాపసులను నమోదు చేసింది. దేశవ్యాప్తంగా వినియోగదారుల ఫిర్యాదులను సమర్థవంతంగా, సకాలంలో వ్యాజ్యాలకు ముందు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రధాన చొరవ వినియోగదారుల రక్షణ చట్టం, 2019 కింద వ్యాజ్యానికి ముందు దశలో పనిచేస్తున్న NCH,

## బంగారం అమ్మడం గోల్డ్ లోన్: రెండింటిలో ఏది బెస్ట్..? ఈ లెక్కలు తెలుసుకోండి..



బంగారం అమ్మడం Vs గోల్డ్ లోన్: రెండింటిలో ఏది బెస్ట్..? ఈ లెక్కలు తెలుసుకోండి. భారతీయ కుటుంబాల్లో బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాదు ఆపత్కాలంలో ఆదుకునే అతిపెద్ద ఆర్థిక భరోసా. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. చాలామంది తమ వద్ద ఉన్న బంగారాన్ని అమ్ముకోవాలా లేక దానిపై రుణం తీసుకోవాలా అనే సందిగ్ధంలో ఉంటారు. దీన్ని గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..బంగారం అమ్మడం %ఎం% గోల్డ్ లోన్: రెండింటిలో ఏది బెస్ట్..? ఈ లెక్కలు తెలుసుకోండి..భారతీయ కుటుంబాల్లో బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాదు, ఆపత్కాలంలో ఆదుకునే అతిపెద్ద ఆర్థిక భరోసా. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో.. చాలామంది తమ వద్ద ఉన్న బంగారాన్ని అమ్ముకోవాలా లేక దానిపై రుణం తీసుకోవాలా అనే డౌట్ చాలా మందిలో ఉంటుంది.

**బంగారం అమ్మడం లాభమా? గోల్డ్ లోన్ తీసుకోవడం మేలా?**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో పసిడి ధరలు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. 2025లో ఇప్పటివరకు బంగారం 70శాతం, వెండి ఏకంగా 150శాతానికి పైగా లాభపడి 1979 నాటి రికార్డులను తిరగరాశాయి. ఈ క్రమంలో బంగారాన్ని నగదుగా మార్చుకునే విషయంలో ఈ కింది అంశాలను గమనించాలి.

**అమ్మితే నష్టమా?**

సాధారణంగా ఆభరణాలను అమ్మడం ఆర్థికంగా నష్టదాయకమని విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే.. ఆభరణాలను అమ్మేటప్పుడు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటివి పోగా సుమారు 25శాతం విలువను మీరు వెంటనే కోల్పోతారు. భారతీయులకు బంగారం వారసత్వ సంపద. అమ్మడం వల్ల ఆ సెంటిమెంట్ దెబ్బతింటుంది. మళ్ళీ అదే నగలను కొనాలంటే రెట్టింపు ఖర్చు అవుతుంది.

**గోల్డ్ లోన్ ఎందుకు బెటర్**

ఆర్‌బీఐ డేటా ప్రకారం.. 2025 అక్టోబర్‌లో గోల్డ్ లోన్లు 128.5శాతం పెరిగి రూ. 3.38 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దీనికి కారణాలు.. రుణం తీసుకుంటే బంగారం మీ దగ్గరే ఉంటుంది. ధరలు పెరిగితే ఆ లాభం కూడా మీకే చెందుతుంది. ఏప్రిల్ 2026 నుండి అమలులోకి రానున్న నిబంధనల ప్రకారం.. రూ. 2.5 లక్షల లోపు రుణాలకు బంగారం విలువలో 85శాతం వరకు, రూ. 5 లక్షల పైన 75శాతం వరకు రుణం పొందవచ్చు. బ్యాంకుల్లో వడ్డీ రేట్లు 8శాతం నుండి 12.5శాతం మధ్య ఉంటాయి. ఇది పర్సనల్ లోన్ల కంటే చౌక.

**పన్ను ప్రయోజనాలు**

అమ్మితే పన్ను: బంగారాన్ని అమ్మితే వచ్చే లాభాలపై మూలధన లాభాల పన్ను చెల్లించాలి. 3 ఏళ్ల తర్వాత అమ్మితే ఇండెక్సేషన్ ప్రయోజనాలతో 20శాతం పన్ను పడుతుంది.

**లోన్‌పై పన్ను లేదు: గోల్డ్ లోన్ తీసుకోవడం వల్ల ఎటువంటి పన్ను బాధ్యత ఉండదు. ఎందుకంటే ఇక్కడ యాజమాన్యం మారడం లేదు.**

రుణదాతను ఎంచుకోవడం ఎలా?

వడ్డీ రేట్లు రుణదాతను బట్టి మారుతుంటాయి:

ప్రభుత్వ బ్యాంకులు: 8.05శాతం 9.15శాతం

ప్రైవేట్ బ్యాంకులు: 8.75శాతం 10.60శాతం

NBFC\T (ముత్తూట్, మణప్పురం వంటివి): 9శాతం 27శాతం

**అడుగు వేసే ముందు..**

మీరు బంగారు రుణం తీసుకునే ముందు మీ యజమాని నుండి సాఫ్ట్ లోన్, కుటుంబ సభ్యుల నుండి సాయం లేదా పాలసీలపై రుణం తీసుకునే అవకాశాలను పరిశీలించండి. ఇవి గోల్డ్ లోన్ కంటే తక్కువ ఒత్తిడితో కూడుకున్నవి. ఒకవేళ గోల్డ్ లోన్ తీసుకుంటే ఖచ్చితమైన తిరిగి చెల్లింపు ప్రణాళికను ముందే వేసుకోండి.. లేదంటే మీ సంపదను కోల్పోయే ప్రమాదం ఉంది.

## బంగారం vs వెండి.. 2026లో ఏది కొంటే లాభం.. కనకవర్షం కురిపించేది ఇదే..




Gold vs Silver: 2025లో బంగారం, వెండి భారీ లాభాలనిచ్చాయి. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి ధరల పెరుగుదలకు కారణాలు. మరి కొత్త సంవత్సరంలో వీటి ధరలు ఎలా ఉంటాయి. దేనిలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయి..? దీనిపై నిపుణులు ఏమంటున్నారు..? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..బంగారం, వెండి ధరలు గత ఏడాది కాలంగా అంతకంతకూ పెరుగుతూ ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టాయి. గడిచిన ఏడాది కాలంగా స్టాక్ మార్కెట్ కంటే బులియన్ మార్కెట్ ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపించింది. నిఫ్టీ 50 కేవలం 10.18శాతం రాబడిని ఇస్తే.. బంగారం 78శాతం, వెండి ఏకంగా 144శాతం లాభాలను అందించాయి. ఈ నేపథ్యంలో 2026 సంవత్సరంలో ఈ విలువైన లోహాల ప్రస్థానం ఎలా ఉండబోతోంది? నిపుణుల అంచనాలు ఏంటి? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.రికార్డు స్థాయిలో ధరల పెరుగుదలగత డిసెంబర్ 2024లో రూ.75,233 వద్ద ఉన్న బంగారం ధర.. ఇప్పుడు రూ.1,33,589కి చేరింది. అదే సమయంలో వెండి కిలోకు రూ. 85,146 నుండి రూ. 2,08,062కి ఎగబాకింది. ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, అమెరికా సుంకాల విధింపు వల్ల ఏర్పడిన ఆర్థిక అనిశ్చితి ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.2026లో ధరల అంచనా: ఎంత పెరగవచ్చు?నిపుణుల విశ్లేషణ ప్రకారం.. 2026లోనూ పసుపు, తెలుపు లోహాల జోరు కొనసాగనుంది. బంగారం రూ.1,50,000 నుంచి 1,65,000 చేరే అవకాశం ఉంది. కిలో వెండి రూ.2,30,000 %-% రూ.2,50,000 చేరే అవకాశం ఉంటుంది. ఆనంద్ రతి డైరెక్టర్ నవీన్ మాథుర్ అభిప్రాయం ప్రకారం.. వడ్డీ రేట్ల తగ్గింపు, బలహీనపడుతున్న డాలర్, భౌగోళిక రాజకీయ పరిస్థితులు బంగారానికి మద్దతునిస్తాయి. అయితే శాతం పరంగా చూస్తే బంగారం కంటే వెండి మెరుగైన రాబడిని ఇచ్చే అవకాశం ఉంది.పరిశ్రమల్లో డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటం వల్ల వెండి ధరలు వేగంగా పెరిగే అవకాశం ఉందని రిద్ధి సిద్ధి బులియన్స్ %వీణ% పృథ్వీరాజ్ కొఠారి తెలిపారు. ముఖ్యంగా 2026 మొదటి అర్ధభాగంలో వెండి దూసుకుపోవచ్చు. పోర్ట్‌ఫోలియో స్థిరత్వం కోసం బంగారం ఎప్పుడూ ఉత్తమమైనది. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకోవడానికి ఇది ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు.పెట్టుబడి వ్యూహంనిపుణులు ఇచ్చే సలహా ఏంటంటే.. బంగారంపై దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం %ూఞ% పద్ధతిలో పెట్టుబడి పెట్టడం శ్రేయస్కరం. ఇది సగటు కొనుగోలు వ్యయాన్ని తగ్గిస్తుంది. వెండిలో అస్థిరత ఎక్కువ. కాబట్టి మార్కెట్ తగ్గినప్పుడు ఏకమొత్తంగా లేదా క్రమబద్ధమైన %ూఞ%ల ద్వారా చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టాలని %ఞూ% క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ్ జైన్ సూచించారు.సంవత్సరం ప్రారంభంలో 87గా ఉన్న బంగారం-వెండి నిష్పత్తి ప్రస్తుతం 64.70కి పడిపోయింది. ఈ నిష్పత్తి తగ్గడం అంటే వెండి ధర వేగంగా పెరుగుతోందని అర్థం. చారిత్రాత్మక పరిస్థితులను బట్టి చూస్తే వెండి తన దూకుడును కొనసాగిస్తూ బంగారం ధరతో ఉన్న వ్యత్యాసాన్ని మరింత తగ్గించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. 2026లో కూడా బంగారం, వెండి సానుకూల ధోరణిలోనే ఉంటాయని అని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ తెలిపారు. అయితే ఇన్వెస్టర్లు తమ రిస్క్ సామర్థ్యాన్ని బట్టి స్థిరత్వం కోసం బంగారాన్ని, అధిక లాభాల కోసం వెండిని ఎంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

## Hybrid Cars Mileage లీటరుకు 28.65 కి.మీ

## మైలేజ్.. ఈ 10 హైబ్రిడ్ కార్ల గురించి మీకు తెలుసా?



ఈ రోజుల్లో మీరు కూడా మీ కోసం కొత్త హైబ్రిడ్ కారు కొనాలని ప్లాన్ చేస్తుంటే, మైలేజ్ పరంగా గొప్పగా ఉండే 10 కార్ల గురించి తెలుసుకోండి. మైలేజీ పరంగా మార్కెట్లో హవా కొనసాగిస్తున్నాయి. మీరు తక్కువ ధరల్లో..

భారతదేశంలో పెట్రోల్, డీజిల్, CNG ధరలు పెరగడం వల్ల EVలు,హైబ్రిడ్ కార్ల పట్ల ప్రజల ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా అధిక మైలేజ్ కలిగిన హైబ్రిడ్ కార్లకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. నేడు బడ్జెట్ నుండి కోట్ల విలువైన లగ్జరీ సూపర్ కార్ల వరకు గొప్ప మైలేజీని అందించే ఎంపికలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇటీవలి నెలల్లో మారుతి సుజుకి విక్టోరిస్ నుండి టయోటా హైరైడర్,హైక్రాస్ వరకు వాహనాల బంపర్ అమ్మకాలు దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. అటువంటి పరిస్థితిలో మైలేజ్ పరంగా సూపర్ కంటే ఎక్కువ ఉన్న 10 హైబ్రిడ్ కార్ల గురించి తెలుసుకుందాం.శీతాకాలంలో ఈ కూరగాయను పండించండి.. తక్కువ ఖర్చుతో రెట్టింపు ఆదాయం!విక్టోరిస్: మారుతి సుజుకి కొత్త మిడ్‌సైజ్ %SUV% విక్టోరిస్ మైలేజ్ పరంగా అందరినీ మించిపోతోంది. విక్టోరిస్ హైబ్రిడ్ వేరియంట్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.50 లక్షల నుండి రూ. 19.99 లక్షలు. మైలేజ్ లీటరుకు 28.65 కి.మీ. చిన్న బడ్జెట్‌లో గరిష్టంగా ఆదా చేయాలనుకునే వారికి ఇది గొప్ప ఎంపిక.

**టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్:** టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మారుతి సుజుకి గ్రాండ్ విటారా ప్లాట్‌ఫామ్‌పైనే నిర్మించింది. ఈ మిడ్-సైజ్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.95 లక్షల నుండి ప్రారంభమై రూ. 19.76 లక్షల వరకు ఉంటుంది. ఈ లీటరుకు 27.97 కి.మీ మైలేజీని అందిస్తుంది. గ్రాండ్ విటారా దాని బలమైన హైబ్రిడ్ టెక్నాలజీకి ప్రసిద్ధి చెందింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.77 లక్షల నుండి ప్రారంభమై రూ. 19.72 లక్షల వరకు ఉంటుంది. దీని అతిపెద్ద లక్షణం దాని మైలేజ్ 27.97 కిమీ/లీ వరకు ఉంటుంది. ఇది సుదూర ప్రయాణానికి చాలా సరసమైనదిగా చేస్తుంది.టయోటా ఇన్నోవా హైక్రాస్: టయోటా ఇన్నోవా హైక్రాస్ మైలేజ్ దృక్పథాన్ని మార్చి పెద్ద %వీూం%గా రూపాంతరం చెందింది. ఎక్స్-షోరూమ్ ధర రూ. 18.16 లక్షల నుండి రూ. 30.83 లక్షల వరకు ఉన్న ఈ కారు లీటర్‌కు 23.24 కి.మీ. మైలేజీని అందిస్తుంది. పెద్ద కుటుంబాలకు ఇది అత్యంత సౌకర్యవంతమైన, సరసమైన ఎంపిక.

**హోండా సిటీ హైబ్రిడ్:** హోండా సిటీ హైబ్రిడ్ మిడ్-సైజ్ సెడాన్ కారు ప్రియులకు ఒక గొప్ప ఎంపిక. దీని ధర రూ. 19.48 లక్షలు (ఎక్స్-షోరూమ్). హోండా సిటీ హైబ్రిడ్ లీటర్‌కు 27.13 కి.మీ. మైలేజీని ఇస్తుంది. HEV టెక్నాలజీ నగరం, హైవేలపై సజావుగా ప్రయాణించడానికి వీలు కల్పిస్తుంది.

**టయోటా కామ్రీ:** టయోటా క్యామ్రీ ప్రీమియం సెడాన్ విభాగంలో హైబ్రిడ్ కారుకు గొప్ప ఉదాహరణ. రూ. 47.48 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో ఈ కారు లగ్జరీ ఫీచర్లను మాత్రమే కాకుండా 25.49 కి.మీ/లీ మైలేజీని కూడా అందిస్తుంది.

**లెక్సస్** ES: మీరు లగ్జరీతో కూడిన హైబ్రిడ్‌ను ఆస్వాదించాలనుకుంటే లెక్సస్ ESఒక గొప్ప ఎంపిక. రూ. 62.65 లక్షల నుండి రూ. 68.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో ఈ ప్రీమియం కారు లీటరుకు 18 కి.మీ మైలేజీని అందిస్తుంది.

BMW M5 హైబ్రిడ్: కొత్త BMW M5 ఒక ప్లగ్-ఇన్ హైబ్రిడ్ సూపర్ కార్. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 2.01 కోట్లు. ఈ కారు హైబ్రిడ్ మోడ్‌లో 49.75 మైలేజీని ఇస్తుంది. వేగంతో పాటు ఆధునిక సాంకేతికతను కోరుకునే వారి కోసం ఇది

**టయోటా వెల్‌ఫైర్:** టయోటా వెల్‌ఫైర్ భారతదేశంలోని అత్యంత విలాసవంతమైన %వీూం%లలో ఒకటి. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.20 కోట్ల నుండి రూ. 1.30 కోట్ల మధ్య ఉంటుంది. దీని పెద్ద పరిమాణం, లగ్జరీ ఉన్నప్పటికీ హైబ్రిడ్ అయినప్పటికీ ఇది లీటరుకు 16 కి.మీ మైలేజీని అందించగలదు.

## అండర్- 19 వరల్డ్?కప్?నకు భారత్
# జట్టు ప్రకటన- కెప్టెన్?గా ఆయూశ్ మాత్రే

19 వరల్డ్?కప్?నకు భారత్ జట్టు ప్రకటన- ఆయూశ్ మాత్రే నాయకత్వంలో బరిలోకి దిగనున్న టీమ్ఇండియా- ఆ సిరీస్?కు మాత్రం కెప్టెన్?గా వైభవ్



2026 అండర్ 19 వరల్డ్?కప్? టోర్నమెంట్?కు భారత జట్టును బీసీసీఐ తాజాగా ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టును బోర్డు శనివారం అనౌన్స్? చేసింది. ఈ జట్టుకు ఆయూశ్ మాత్రే కెప్టెన్?గా వ్యవహరించనున్నాడు. విహాన్ మల్హోత్ర వైస్? కెప్టెన్?గా ఎంపికైయ్యాడు. ఈ జట్టులో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా ఉన్నాడు. అయితే వరల్డ్?కప్? కంటే ముందు యంగ్ టీమ్ఇండియా, సౌతాఫ్రికాతో వన్డే సిరీస్?లో ఆడనుంది. ఆ సిరీస్?కు కూడా ఇదే జట్టుతో భారత్? బరిలోకి దిగనుంది. కాగా, ఈ వరల్డ్?కప్ టోర్నమెంట్ జనవరి 15న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 06న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ ప్రతిష్మాత్మక టోర్నీకి జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 5సార్లు ఛాంపియన్ అయిన టీమ్ఇండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్?గా బరిలోకి దిగనుంది. భారత్ గ్రూప్ బీలో ఉంది. భారత్?తోపాటు ఈ గ్రూప్?లో న్యూజిలాండ్, యుఎస్ఏ మరియు బంగ్లాదేశ్ ఉన్నాయి.

### టోర్నీ ఇలా

ఈ టోర్నమెంట్?లో భారత్?సహా 16 జట్లు పాల్గొననున్నాయి. ఈ జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ముందుగా గ్రూప్ మ్యాచ్?లు నిర్వహిస్తారు. తర్వాత ఆ తర్వాత సూపర్ సిక్స్ దశ మ్యాచ్?లు ఉంటాయి. ఆ తర్వాత సెమీ- ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్?లు జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్?లు హరారే ఆతిథ్యమివ్వనుంది.

### భారత్ మ్యాచ్?లు

ఈ వరల్డ్?కప్?లో భారత్ తన తొలి మ్యాచ్? %ఖూూ%తో ఆడనుంది. జనవరి 15న బులావాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఈ మ్యాచ్? ఆడనుంది. ఆ తర్వాత కూడా అదే వేదికపై 17న బంగ్లాదేశ్‌తో, జనవరి 24న న్యూజిలాండ్‌తో టీమ్ఇండియా గ్రూప్ మ్యాచ్‌లు ఆడనుంది. కాగా, అండర్ 19 వరల్డ్?కప్?లో టీమ్ఇండియా ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2000, 2008, 2012, 2018, 2022 ఎడిషన్లలో భారత్ టైటిళ్లు నెగ్గింది. నాలుగుసార్లు రన్నరప్?గా నిలిచింది.

### సౌతాఫ్రికా సిరీస్?కు కెప్టెన్?గా వైభవ్

ఆయుశ్ మత్రే, విహాన్ మల్హోత్ర ఇద్దరు ఆటగాళ్లు మణికట్టు గాయాలకు గురయ్యారు. దీంతో దక్షిణాఫ్రికా పర్యటనకు ఈ ఇద్దరూ దూరం కానున్నారు. దీంతో ఈ సిరీస్?కు వైభవ్ కెప్టెన్?గా వ్యవహరించనున్నాడు. ఇక ఆయూశ్, విహాన్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కొన్ని రోజులు ఉండి చికిత్స తీసుకుంటారు. అయితే అండర్- 19 ప్రపంచ కప్ సమయానికి మళ్లీ ఈ ఇద్దరూ జట్టులో చేరతారు.

### మాత్రే అవుతాడా ఆరో కెప్టెన్?

భారత్?కు ఇప్పటికాదా ఐదుగురు కెప్టెన్లు అండర్ - 19 టైటిల్ అందించారు. గతంలో మహ్మద్ కైఫ్ (2000), విరాట్ కోహ్లీ (2008), ఉన్ముక్త్ చంద్ (2012), పృథ్వీ షా (2018), యష్ దుల్ (2022) టీమ్ఇండియాను ఛాంపియన్?గా నిలిపారు. ఇప్పుడు ఈ లిస్ట్?లో ఆయూశ్ మాత్రే కూడా చేరాలని టీమ్ఇండియా ఫ్యాన్స్ భావిస్తున్నారు.

### సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్? షెడ్యూల్

తొలి వన్డే- జనవరి 03- విల్మోర్ పార్క్ రెండో వన్డే- జనవరి 05- విల్మోర్ పార్క్ మూడో వన్డే- జనవరి 07- విల్మోర్ పార్క్ 19 ప్రపంచ కప్ 2026 కోసం భారత 19 జట్టు : ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ ఎ. పటేల్, మహ్మద్ ఈనాన్, హెనిల్ పటేల్, డి. దీపేష్, కిషన్ కుమార్ సింగ్, ఉదవ్ మోహన్

## ఫ్యాటీలివర్ రిస్క్‌ను తగ్గిస్తున్న ద్రాక్ష.
# అందులోని సమ్మేళనాలే కారణం!



శరీరంలో అధిక కొవ్వుతో, ఫ్యాటీ లివర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? అట్లయితే డైలీ రెండు కప్పుల ద్రాక్షపండ్లను తినండి! కొంతకాలానికి మీ సమస్య తీరిపోవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. ఫుడ్ జర్నల్‌లో పబ్లిష్డ్ అయిన ఒక పరిశోధన కూడా ఇదే చెబుతోంది. ద్రాక్ష తినడంవల్ల అధిక కొవ్వు కలిగిన ఆహారాలను తినడంవల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను అవి కొంత వరకు తగ్గించి, నాన్ - ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (%ఔూ%) ప్రమాదాన్ని తగ్గిస్తాయని పేర్కొన్నది. ద్రాక్ష తినడంవల్ల ఫ్యాటీ లివర్ రిస్క్ తగ్గడానికి ప్రధాన కారణం ఈ పండ్లలో ఉండే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలు అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇవి జన్యువుల బిహేవియర్‌ను ప్రభావితం చేస్తాయి. శాస్త్రవేత్తలు 5% స్టాండర్డైజ్డ్ గ్రేప్ పౌడర్‌తో అధిక కొవ్వు ఆహారం ఇచ్చిన ఎలుకలపై 13 వారాల పాటు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఇందులో భాగంగా ద్రాక్ష పండ్లను లేదా వండ్ల రసాన్ని ఎలుకలకు ఇవ్వడంవల్ల కొంత కాలానికి వాటి శరీరంలోని కొవ్వు నిల్వలు, కొలెస్ట్రాల్ ఉత్పత్తిలో పాల్గొనే జన్యువుల తగ్గాయి. అంతేకాకుండా అవి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కొనే, అలాగే డిటాక్సిఫికేషన్‌కు సహాయపడే జన్యువుల పెరిగాయి. ఇది మానవులకు కూడా వర్తిస్తుందని పరిశోధకులు అంటున్నారు. అంతేకాకుండా అధిక కొవ్వు కలిగిన ఆహారాలు తినడంవల్ల కాలేయం ఒత్తిడికి గురైనప్పుడు, ద్రాక్షలోని సమ్మేళనాలు ఆ భారాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడతాయి. అలాగని కేవలం ద్రాక్ష పండ్లు మాత్రమే అధిక కొవ్వు తగ్గడానికి ప్రధాన ప్రత్యామ్నాయం మాత్రం కాదు. కొవ్వును తగ్గించే ఆహారంలో ద్రాక్ష పండ్లను ఒక భాగంగా మాత్రమే చూడాలంటున్నారు నిపుణులు. దీంతోపాటు సమతుల ఆహారం, రెగ్యులర్ వ్యాయామాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం.

## టీమ్ ఇండియాకు కొత్త కోచ్..
# వార్తలపై స్పష్టమైన ప్రకటన చేసిన బీసీసీఐ




భారత టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ను తప్పించి, ఆ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌ను నియమిస్తారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్నాయి. ఈ వార్తలను భారత క్రికెట్ నియంత్రణ మండలి తీవ్రంగా ఖండించింది. అటువంటి ప్రతిపాదన ఏది బోర్డు ముందు లేదని, కోచ్ మార్పుపై ఎలాంటి చర్చలు జరగలేదని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతానికి గంభీర్ తన పదవిలో కొనసాగుతారని, కేవలం కొన్ని ఓటముల ఆధారంగా కీలక నిర్ణయాలు తీసుకోబోమని బోర్డు ఉన్నతాధికారులు వెల్లడించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్‌కు గురవ్వడంతో గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తాయి. దాదాపు 12 ఏళ్ల తర్వాత భారత్ తన సొంత గడ్డపై సిరీస్ కోల్పోవడంతో, గంభీర్ చేస్తున్న అతి ప్రయోగాలు జట్టు కొంపముంచుతున్నాయని అభిమానులు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, జట్టు ప్రస్తుతం సీనియర్ల నిష్క్రమణతో ఒక పరివర్తన దశలో ఉందని, గంభీర్‌కు మరికొంత సమయం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది.

# 'గంభీర్ స్థానంలో టీమ్ఇండియాకు కొత్త కోచ్?'- ప్రచారంపై క్లారిటీ- ఏం చెప్పిందంటే?

గంభీర్?ను కోచ్? పదవిలోంచి తప్పించనున్నారని జోరుగా ప్రచారం- అతడి స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ రానున్నాడని పుకార్లు- ఈ వ్యవహారంపై క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ సెక్రటరీ



టీమ్ఇండియాకు ప్రస్తుతం హెడ్? కోచ్?గా ఉన్న గౌతమ్ గంభీర్?ను లిమిటెడ్ ఓవర్లకు పరిమితం చేసి, టెస్టు ఫార్మాట్?కు కొత్త కోచ్?ను నియమిస్తారని కొద్ది రోజులుగా ప్రచారం సాగుతోంది. వైట్?బాల్ ఫార్మాట్లలో గంభీర్ కోచ్?గా సఫలీకృతమవుతున్నప్పటికీ, టెస్టుల్లో మాత్రం ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. దీంతో సుదీర్ఘ ఫార్మాట్?కు కోచ్?ను మార్చే పనిలో బీసీసీఐ ఉందని, ఇందుకోసం మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్?ను కూడా సంప్రదించిందని వార్తలు వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై బీసీసీఐ స్పందించింది. సెక్రటరీ దేవజిత్ సైకియా తాజాగా మీడియాతో మాట్లాడుతూ ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు. భారత జట్టులో కోచ్? మార్పు ప్రచారాన్ని బీసీసీఐ కొట్టిపారేసింది. వీవీఎస్ లక్ష్మణ్‌తో చర్చలు జరిపినట్లు వచ్చిన వార్తలను బోర్డు ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా ఖండించారు. గంభీర్?ను మారుస్తున్నారంటూ వస్తున్న వార్తలు ఉత్తి పుకార్లేనని అభిమానులు వాటిని నమ్మకూడదని చెప్పారు. అవన్నీ ఊహాజనిత వార్తలే అని పేర్కొన్నారు. అలాగే ఎంతో ఆలోచించిన తర్వాతే బీసీసీఐ ఏదైనా నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. 'గౌతమ్ గంభీర్‌ను కోచ్? పదవి నుంచి తప్పిస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదు. అవన్నీ ఉత్త పుకార్లే. బోర్డు స్థాయిలో ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరగలేదు. కాంట్రాక్ట్ ప్రకారం గౌతమ్ గంభీర్ కొనసాగుతాడు. మేము ఎవరినీ సంప్రదించలేదు. 2027 వన్డే వరల్డ్?కప్ వరకూ గంభీర్‌తో కాంట్రాక్ట్ ఉంది. అప్పటిదాకా కోచింగ్ వ్యవస్థలో ఎలాంటి మార్పులు ఉండవు. గంభీర్‌పై మాకు విశ్వాసం ఉంది' అని సైకియా అన్నారు. అలాగే ఇలాంటి పుకార్లు ఎలా వస్తాయో అర్థం కావడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'అసలు ఇలాంటి వార్తలు ఎలా వస్తాయో కూడా అర్థం కావట్లేదు. మంచి పేరున్నటువంటి న్యూస్ ఏజెన్సీలు కూడా ఇలాంటి కథనాలు ప్రచురించ చేయడం కరెక్ట్ కాదు. బయట ప్రజలు తమకు నచ్చిన విధంగా ఆలోచనలు చేస్తుంటారు. బీసీసీఐ మాత్రం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. ఇవన్నీ ఎవరో కల్పించిన ఊహాజనితమైన వార్తలే' అని దేవజిత్ సైకియా క్లారిటీ ఇచ్చారు.

### ఇదీ ప్రచారం!

గంభీర్ కోచ్?గా బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలో భారత్ సొంతగడ్డపై రెండుసార్లు వైట్?వాష్?కు గురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో మూడుకు మూడు టెస్టుల్లో ఓడిన భారత్ స్వదేశంలో క్లీన్?స్వీప్ అయ్యింది. దీంతో ఆ తర్వాత సీనియర్లు అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఒకరకంగా ఈ ఓటమికి బాధ్యత వహిస్తూ గంభీర్‌పై చెప్పేశారని అనుకోవచ్చు! అదేదో పొరపాటున జరిగిందని మర్చిపోయేలోపే, ఈ ఏడాది నవంబర్?లో మరోసారి అలాంటి ఘోర పరాభవమే ఎదురైంది. ఇటీవల సౌతాఫ్రికాతో టీమ్ఇండియా సొంతగడ్డపై రెండు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడింది. ఇందులో రెండు మ్యాచ్?ల్లోనూ అలవోకగా గెలుస్తుందనుకున్న భారత్? ఓడిపోయి, ఏడాది వ్యవధిలో రెండోసారి వైట్?వాష్?కు గురైంది. దీంతో ఈసారి అందరూ గంభీర్?నే నిందించారు. అతడిని కోచ్‌గా తప్పించాలని అనేక డిమాండ్లు వినిపించాయి. దీంతో బీసీసీఐ కూడా ఈ వ్యవహారంపై దృష్టి పెట్టిందని, అందులో భాగంగానే లక్ష్మణ్‌తో సంప్రదింపులు జరిపిందని వార్తలు వచ్చాయి. మరో రెండు నెలల్లో టెస్టు జట్టుకు కోచ్? మార్పు ఉంటుందని ప్రచారం సాగింది. ఈ క్రమంలో బోర్డు సెక్రటరీ సైకియా ఈ పుకార్లకు చెక్ పెట్టారు. దీంతో గంభీర్ కోచ్?గా కొనసాగుతారని క్లారిటీ వచ్చేసింది.

# రో- కో జోడీ 'తగ్గేదేలే'- బ్యాటింగ్‌లో పెరిగిన జోరు- సీనియర్లకు ఈ ఇయర్ హ్యాపీ ఎండింగే!

2025లో రో- కో రిపోర్ట్- సీనియర్లకూ ఈ ఏడాది తప్పని విమర్శలు- రీఎంట్రీలో కమ్?బ్యాక్ అదుర్స్- బ్యాట్?తోనే అన్నింటికీ సమాధానం చెప్పిన స్టార్లు. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కెరీర్‌లో 2025 ఏడాది అత్యంత కీలకమైంది. గతేడాది టీ20 ఫార్మాట్?కు రిటైర్మెంట్ ఇచ్చేసిన ఈ ఇద్దరూ ఈ ఏడాది టెస్టులకు గుడ్? బై చెప్పేశారు. కొద్ది రోజుల గ్యాప్?తో మే నెలలో రో-కో టెస్టు క్రికెట్? నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్?లోనే కొనసాగుతున్న రో-కో 2027 వన్డే వరల్డ్?కప్?లో ఆడడమే లక్ష్యంగా సాగుతున్నారు.

### పుకార్లకు చెక్

రోహిత్? టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చిన అనంతరం, బీసీసీఐ అతడిని వన్డే ఫార్మాట్ కెప్టెన్సీ తొలగించింది. ఏడాది వ్యవధిలోనే రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన రోహిత్?ను కెప్టెన్సీ నుంచి దించేయడంతో వన్డే జట్టులోనూ అతడి?కి చోటు కష్టమే అని పుకార్లు పుట్టుకొచ్చాయి. ఐపీఎల్ తర్వాత టీమ్ఇండియా వన్డే మ్యాచ్?లకు చాలా గ్యాప్ ఉండడంతో రోహిత్ కెరీర్? గురించి రోజుకో కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. కోచ్?తో అంతర్గతంగా విభేదాలు ఉన్నాయని, ఇకపై జట్టులో కొనసాగడం కష్టమేనని రూమర్స్ వచ్చాయి. అన్నింటికీ చెక్ పెడుతూ అక్టోబర్?లో జరిగిన ఆస్ట్రేలియా వన్డే సిరీస్?కు ఎంపికయ్యాడు హిట్?మ్యాన్.

### సూపర్ కమ్?బ్యాక్

ఈ ఏడాది మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత రోహిత్ ఏడు నెలల అనంతరం అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. అక్టోబర్?లో ఆసీస్ వన్డే సిరీస్?లో ఆడాడు. అయితే ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో అతడు సింగిల్ డిజిట్?కే పరిమితమయ్యాడు. దీంతో రోహిత్ పనైపోయిందని ట్రెండ్ చేశారు. కానీ రెండు వన్డేల్లో హిట్?మ్యాన్ సూపర్ కమ్?బ్యాక్ ఇచ్చాడు. హాఫ్?సెంచరీ (78 పరుగులు) సాధించాడు. ఆ తర్వాత మూడో వన్డే ఏకంగా సెంచరీతో సత్తా చాటాడు. దీంతో సిరీస్? పోయినా రోహిత్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'?గా ఎంపికైయ్యాడు. నవంబర్?లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్?లోనూ రోహిత్ అద్భుతంగా ఆకట్టుకున్నాడు. ఇందులో మూడు మ్యాచ్?ల్లో రెండు సెంచరీలతో రాణించాడు. 146 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఇక రీసెంట్?గా డొమెస్టిక్ టోర్నీ విజయ్ హజారేలోనూ రోహిత్ సెంచరీ బాదాడు. ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తూ, సిక్కింపై 151 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు.



### విరాట్?ది అదే కథ

మరోవైపు విరాట్ కోహ్లీది దాదాపు ఇదే స్టోరీ. విరాట్ కూడా అక్టోబర్?లో ఆసీస్? సిరీస్?తోనే రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఈ సిరీస్?లో తొలి రెండు మ్యాచ్?ల్లో డకౌటైయ్యాడు. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. అయితే మూడో మ్యాచ్?లో మళ్లీ ఫామ్ అందుకున్నాడు. హాఫ్ సెంచరీతో అదిరగొట్టాడు. ఇక సౌతాఫ్రికా సిరీస్?లో?నూ అదే ఫామ్ కొనసాగించాడు. మూడు మ్యాచ్?ల్లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సహా 302 పరుగులు నమోదు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'?గా ఎంపికైయ్యాడు. తాజాగా విజయ్‌హజారే ట్రోఫీలోనూ సత్తా చాటాడు. ఢిల్లీ తరఫున ఆడిన రెండు మ్యాచ్?ల్లో ఓ సెంచరీ (131), ఓ హాఫ్ సెంచరీ (77) చేశాడు.

### విమర్శలకు బ్యాట్?తోనే సమాధానం

టీమ్ఇండియా స్టార్లు అయినప్పటికీ రో-కో ఈ ఏడాది అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలవగానే అందరూ రో-కో జోడీని ప్రశంసించారు. కానీ మూడు నెలల్లో అంతా మారిపోయింది. టెస్టుల నుంచి తప్పుకున్నా వయసు ఎక్కువవుతుండడంతో వన్డే జట్టులోనూ చోటు ఎందుకంటూ విమర్శలు వచ్చాయి! అయితే ఆ విమర్శలు అన్నింటికీ రో-కో తమ బ్యాట్?తోనే సమాధానం చెప్పారు. పరుగుల దాహం ఇంకా తీరలేదని, తమలో ఇంకా అత్యుత్తమ క్రికెట్ దాగి ఉందని విమర్శకుల నోళ్లను ఈ ప్రదర్శనతో మూయిస్తున్నారు. ఈ ఏజ్?లోనూ యువ క్రికెటర్లలా ఫిట్?నెస్ కాపాడుకుంటూ బ్యాటింగ్ జోరు పెంచుతున్నారు.

### టాప్? 2లో

ప్రస్తుతం వన్డే ఫార్మాట్?లోనే కొనసాగుతున్న రోహిత్, విరాట్ అత్యుత్తమ ఫామ్?లో ఉన్నారు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్?లో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ రెండో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఈ ఏడాదిలో ఒడుదొడుకులు ఎదుర్కొన్నా ఏ రేంజ్?లో కమ్?బ్యాక్ ఇచ్చారో చెప్పడానికి ఇదే అద్భుతమైన ఉదాహరణ. అలా ఈ సీనియర్లు 2025 సంవత్సరాన్ని అద్భుతంగానే ముగించారు.

### వచ్చే ఏడాది సవాళ్లే

రీ ఎంట్రీలో ఆసీస్, సౌతాఫ్రికా సిరీస్?ల్లో రో-కో జోడీ ఫుల్ మార్కులతో పాస్ అయ్యింది. అయినప్పటికీ వచ్చే ఏడాది సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. జనవరిలోనే సొంతగడ్డపై న్యూజిలాండ్ సిరీస్ ఉంది. ఈ సిరీస్?లో మరోసారి తమ బ్యాట్ పవర్ ఏంటో చూపించాల్సిన అవసరం ఉంది. తాము అనుకున్నట్లు రాబోయే వన్డే వరల్డ్?కప్?లో ఆడాలంటే, ఈ ఒక్కటే కాదు, ఇప్పట్నుంచి ఆడిన ప్రతీ సిరీస్?లోనూ రాణించాల్సి ఉంది. అలా రాణించాలనే టీమ్ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు. ఏదేమైనా భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లైన రోహిత్, విరాట్ సైతం ఈ ఏడాది అనేక విమర్శలు ఎదుర్కోవడం గమనార్హం.

# "నడుం పోటు" గురించి తెలుసా? - ఇదీ గుండెపోటులాగే ఉంటుందంటున్న నిపుణులు!

లంబార్ యాంజైనా అంటే? - ఇది ఎందుకొస్తుందో వివరిస్తున్న నిపుణులు!

మనం ఎక్కువగా ఎదుర్కొనే ఇబ్బందుల్లో నడుం నొప్పి ఒకటి. ప్రతి ఒకరు ఎప్పుడో అప్పుడు దీని వల్ల బాధపడి ఉంటారు. అయితే, అన్నిసార్లూ ఇది వెన్నెముక సమస్య కాకపోవచ్చు. ముఖ్యంగా ఒకేసారి, దయాబెటిస్ గలవారు నడుం నొప్పితో ఇబ్బంది పడుతుంటే ఒకింత సునిశితంగా గమనించాల్సిందే. ప్రత్యేకించి కూర్చున్నప్పుడు నొప్పి తగ్గటం, నడవటం మొదలెట్టగానే నొప్పి తలెత్తటం, నడక ఆపితే నొప్పి తగ్గటం, కాసేపటికి నొప్పి పూర్తిగా మాయమవుతున్నట్లయితే మరింత కారణమవుతుందొచ్చు. చాలామంది దీన్ని దిగువ వెన్నెముక నొప్పి, సయాటికాగా పొరపడుతుంటారు. దీంతో కొంతమంది క్యాల్షియం, నొప్పి నివారణ మాత్రలు వేసుకుంటుంటారు. మరికొందరు ప్రత్యేక వ్యాయామాలూ చేస్తుంటారు. అయినా, ఫలితం కనిపించదు. సమస్య ఒకటి, చికిత్స మరొకటి అయితే ఏం ప్రయోజనముంటుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే, నడుం నొప్పి వివిధ కారణాల వస్తుందని చెబుతున్నారు. ఇంతకీ నడుం నొప్పి కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### నడుం నొప్పా? పోటా? :

ఎవరికైనా నడుం నొప్పి వచ్చిందంటే మామూలుగా రెండు కారణాలు కనిపిస్తుంటాయి. ఒకటి- దీర్ఘకాల నడుం నొప్పి. ఇది చాలా వరకు కింది వెన్నుపూసలో జరుగుతుంది. రెండు- ఒకేసారి, అధిక బరువు. దీనికి కారణం శారీరక శ్రమ, వ్యాయామం తగ్గిపోవడం. రోజంతా ఎక్కువసేపు కూర్చునే వారిలో వెన్నెముక కదలటం తగ్గుతుందంటున్నారు నిపుణులు. క్రమంగా పూసలు బిగుసుకోవటం మొదలవుతాయని, దీంతో వెన్నెముక సాఫీగా సాగదని చెబుతున్నారు. ఇలాంటివారు పనులు చేయటం మొదలెట్టగానే నొప్పితో విలవిల్లాడుతుంటారని పేర్కొంటున్నారు. దీనికి భిన్నమైంది లంబార్ యాంజైనా అని చెబుతున్నారు.

### లంబార్ యాంజైనా :

ఇందులో నడుస్తున్నప్పుడు నడుం, తొడ నొప్పి మొదలవుతుందంటున్నారు నిపుణులు. వెన్నుపూసలు బిగుసుకోవటంతో దీనికి సంబంధం లేదని చెబుతున్నారు. ఇది నడుం, తొడ భాగాలకు మంచి రక్తం సరఫరా తగ్గటం వల్ల వస్తుందని పేర్కొంటున్నారు. ఎవరైనా కూర్చున్నప్పుడు నడుం నొప్పితో బాధపడుతుంటే లంబార్ యాంజైనా కారణంగా వస్తుందని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా డయాబెటిస్, పొగతాగేవారిలో దీన్ని చూస్తుంటామని వివరిస్తున్నారు. రక్త సరఫరా తగ్గటం వల్ల వచ్చే నొప్పిని వైద్యపరిభాషలో యాంజైనా అంటారు. గుండె కండరానికి



రక్తం సరఫరా తగ్గితే గుండెపోటు వచ్చినట్లుగానే నడుం వద్ద కండరాలకు, తుంటి అవయవాలకు రక్తం తగినంత అందకపోతే లంబార్ యాంజైనాకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే పాదాలకు రక్తసరఫరా తగ్గి, కుళ్లిపోయే (గ్యాంగ్రీన్) ముప్పు పెరుగుతుందని వెల్లడిస్తున్నారు.

### ఎందుకొస్తుంది? :

గుండె నుంచి వచ్చే పెద్ద రక్తనాళం కడుపు గుండా సాగుతూ నడుం కింది భాగానికి వెళ్తుందంటున్నారు నిపుణులు. ఇది నడుం దిగువ కండరాలకు, తుంటి అవయవాలకు రక్తాన్ని సరఫరా చేస్తుందని చెబుతున్నారు. ఈ రక్తనాళం రెండుగా చీలి కుడి, ఎడమ తొడలకు రక్తాన్ని తీసుకెళ్తుందని తెలియజేస్తున్నారు. అక్కడి నుంచి మరింత కిందికి సాగి కాళ్లకు, పాదాలకు రక్తం సరఫరా చేస్తుందని పేర్కొంటున్నారు. వ్యాయామం చేయకపోవటం, రక్తంలో గ్లూకోజు అదుపులో లేకపోవటం వల్ల రక్తనాళాల్లో త్వరగా కొవ్వు పేరుకుపోతుందంటున్నారు. దీంతో లోపలి మార్గం సన్నబడుతుందని తెలియజేస్తున్నారు. పొగ తాగేవారు, డయాబెటిస్ పేషెంట్స్?లో ఇది మరింత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీంతో నడుం, తొడ భాగాలకు మంచి రక్తం అందటం తగ్గుతుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, నడుస్తున్నప్పుడు నడుం నొప్పి తలెత్తుతుందని పేర్కొంటున్నారు. నడుం నొప్పి అనగానే డాక్టర్ సలహా తీసుకోకుండానే మన దగ్గర ఉన్న నొప్పి మాత్రలు వేసుకుంటాం. ఒక మాత్ర పనిచేయకపోతే మరో మాత్ర వాడుతుంటాం. ఇలా వారాలు, నెలల కొద్దీ మారుస్తుంటాం. ఇలా చేయటం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. నడుం నొప్పి కారణం తెలుసుకోకుండా నొప్పి మాత్రలు వాడటం చాలా హానికరం. నడుం, తొడ భాగాలకు సరిగా రక్తం అందకపోవటం వల్ల వచ్చే నొప్పికి సరైన చికిత్స తీసుకోకపోతే భవిష్యత్తులో కాళ్లను కోల్పోయే ప్రమాదం ఉంది. అదే పనిగా నొప్పి మాత్రలు వాడితే కిడ్నీలూ దెబ్బతినొచ్చు. చివరికి కిడ్నీ వైఫల్యమూ సంభవించొచ్చు-డా. కె.కె పాండే వ్యాస్కులర్ %ఒ% కార్డియోథొరాసిక్ సర్జన్

### కాళ్లకు, శృంగారానికి ప్రమాదం :

నడుం నొప్పిని నిర్లక్ష్యం చేస్తే రెండు రకాలుగా హాని కలుగుతుందంటున్నారు నిపుణులు. మగవారిలో అంగానికి రక్త సరఫరా సరిగా జరగకపోతే స్తంభన లోపం, శృంగారాన్ని ఆస్వాదించలేకపోవటానికి దారితీస్తుందని చెబుతున్నారు. అలాగే, కాళ్లకు మంచి రక్తం అందటం తగ్గుతూ వస్తుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, కాళ్లలో తీవ్రమైన నొప్పి, చర్మం నల్లబడటం మొదలవుతుందని పేర్కొంటున్నారు. పాదాలు, కాళ్లు కుళ్లిపోవటమూ ఆరంభమవుతుందని, అప్పుడు వాటిని శస్త్రచికిత్స చేసి తొలగించటం తప్ప మరో మార్గముండదని వెల్లడిస్తున్నారు.

### పొగతాగటం మానెయ్యాలి :

డయాబెటిస్ గలవారికి పొగతాగటం లేదా తరచూ జర్దా, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు తినే అలవాటు కూడా ఉన్నట్లయితే కాళ్లకు అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. దీర్ఘకాలంగా డయాబెటిస్ గలవారికి రక్తనాళాలు దెబ్బతినే ముప్పు ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. దీనికి పొగాకు తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అవుతుందని వివరిస్తున్నారు. కాళ్లు, పాదాలకు రక్తం అందటం మరింత తగ్గుతుంది. త్వరగా గ్యాంగ్రీన్ ముంచుకొస్తుందని పేర్కొంటున్నారు. పొగాకే అలవాటు గల మధుమేహులకు చికిత్స చేసినా ఫలితం అంతగా ఉండకపోవచ్చని తెలియజేస్తున్నారు.

### ఏం చేయాలి? :

నడుం నొప్పితో బాధపడేవారు, ముఖ్యంగా, డయాబెటిస్, పొగతాగే అలవాటు గలవారు నిర్లక్ష్యం చేయొద్దంటున్నారు నిపుణులు. అధునాతన డాప్లర్ స్టడీస్, సీటీ యాంజియోగ్రఫీ పరీక్షల సదుపాయాలున్న ఆసుపత్రికి వెళ్లి, కారణాన్ని తెలుసుకోవాలని సూచిస్తున్నారు. రక్తనాళాలకు లేదా గుండె రక్తనాళాలకు చికిత్స చేసే నిపుణులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. నడుం నొప్పి కారణాన్ని నిర్ధారించటానికి తప్పనిసరంటున్నారు. హాస్పిటల్?లో కాళ్ల ధమనుల బైపాస్, యాంజియోప్లాస్టీ, స్టెంట్ చికిత్సల సదుపాయాలు ఉన్నాయేమో చూసుకోవాలని వివరిస్తున్నారు. అవసరమైతే అక్కడ వెన్నెముక సర్జరీకూడా చేయగలిగే ఉండాలని గుర్తుంచుకోవాలి.

### చికిత్స ఇలా :

ముందుగా యాంజియోగ్రామ్ పరీక్షతో కడుపు వద్ద రక్తనాళాల్లో పూడికలు తెలుసుకోవటం ద్వారా జబ్బును నిర్ధారిస్తారు. ఇందులో గట్టిలేని రక్తనాళాల్లో పూడికల తీరు తెన్నులు బయటపడతాయంటున్నారు నిపుణులు. ఎలాంటి చికిత్స అవసరమో నిర్ణయించటానికి తోడ్పడుతుందని చెబుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethetelugudaily@gmail.com